


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం


ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 118 | మంగళవారం 3 - 6 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 118 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 3 TUESDAY JUNE 2025 | PAGES : 8 | Rs :2-00

## దేశంలో 4 వేలకు చేరువైన కొవిడ్ కేసులు



అమరావతి : దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం జూన్ 2న ఉదయం 8 గంటల వరకు దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,900 మార్కును దాటి..నాలుగు వేలకు చేరువలో ఉంది. కేరళ, మహారాష్ట్ర, దిల్లీ, గుజరాత్‌లలో కూడా కేసులు గణనీయంగా పెరుగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కేరళ, కర్ణాటకలో ఈ ఇన్ఫెక్షన్‌తో తాజాగా రెండు మరణాలు సంభవించినట్లు తెలిపారు. దీంతో 2025 జనవరి నుంచి దేశంలో కొవిడ్ మరణాల సంఖ్య 32కి చేరుకుంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 2,188 మంది ఆస్పత్రుల నుంచి డిశ్చార్జి అయినట్లు పేర్కొన్నారు.కేసుల సంఖ్య వేగంగా పెరుగుతుందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. 24 గంటల్లో 360 కొత్త ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయన్నారు. కాగా దేశంలో పెరుగుతున్న కొవిడ్ కేసులపై ఇటీవల ప్రపంచ ఆరోగ్యసంస్థ స్పందిస్తూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఇతర వేరియంట్లతో పోలిస్తే ఇది తీవ్రమైన అనారోగ్యానికి దారితీస్తుందన్న సూచనలు ఏమీ లేవని పేర్కొంది. ఇప్పటికే ఆమోదం పొందిన కొవిడ్ వ్యాక్సిన్లు ఈ వేరియంట్ లక్షణాలు, ప్రభావాన్ని కట్టడి చేయడంలో సమర్థంగా పనిచేస్తాయని భావిస్తున్నట్లు తెలిపింది.

### రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా..

డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 3,961గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,435 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 506 యాక్టివ్ కేసులు ఉండగా.. ఏడుగురు మరణించారు. దిల్లీలో 483, పశ్చిమబెంగాల్‌లో 339, గుజరాత్‌లో 338, తమిళనాడులో 199, ఉత్తరప్రదేశ్‌లలో 149, ఒడిశా 12, గురుగ్రామ్ 12, పంజాబ్ 6లో కేసులు నమోదయ్యాయి.


## 'పోలవరం-బనకచర్ల'పై కేంద్రం ముందుకు ఏపీ ప్రతిపాదనలు



అమరావతి: 'పోలవరం-బనకచర్ల' ప్రాజెక్టుపై కేంద్రం ముందుకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకెళ్లనుంది. పోలవరం నుంచి బనకచర్లకు నీటి తరలింపు ప్రాజెక్టుపై కేంద్ర ఆర్థిక శాఖకు రాష్ట్ర అధికారులు పూర్తి వివరాలు అందించనున్నారు.రూ.81 వేల కోట్లతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ఈ ప్రాజెక్టుతో రైతులు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక, నీటిపారుదల శాఖ అధికారులు వివరించనున్నారు.గత నెలలో జరిగిన భేటీల్లో ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను ప్రధాని, ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. సీఎం ప్రతిపాదనలపై పూర్తి వివరాలు ఇవ్వాలని గతంలో కేంద్ర ఆర్థిక శాఖ కోరింది. ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేత్‌కు ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ప్రాజెక్టు సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు వచ్చే లాభనష్టాలను వివరించనున్నారు. భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్వీయ ఆర్థిక ప్రాజెక్టుగా ఉంటుందని వెల్లడించనున్నారు. తెలంగాణ లేవనెత్తనున్న అభ్యంతరాలపై కూడా ప్రజెంటేషన్‌లో సమాధానం ఇచ్చే అవకాశం ఉంది.


## మా అమ్మ ఎక్కడుంది?

### సుప్రీంకోర్టులో యువకుడి పిటిషన్



దిల్లీ: తన తల్లిని అక్రమంగా నిర్బంధించారని అస్సాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక యువకుడు ఆరోపణలు చేశాడు. ఆమె ఎక్కడుందో తెలియడం లేదని.. ఆమెను కోర్టులో హాజరుపరచాలని కోరుతూ సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశాడు.ఈ పిటిషన్‌పై విచారణ జరిపేందుకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది.మనోవర బెవా అనే మహిళ బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తిగా పరిగణిస్తూ గతంలో అస్సాం ప్రభుత్వం ఆమెను అదుపులోకి తీసుకుంది. మూడేళ్ల పాటు నిర్బంధ శిబిరంలో ఉంచారు. 2019లో ఆమెకు నిర్బంధం నుంచి విముక్తి కలిగింది. నాడు మనోవరకు సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. నాటినుంచి వాటిని పాటిస్తూ అస్సాంలో ఉంటున్న ఆమెను ఇటీవల పోలీసులు మళ్లీ నిర్బంధించారు. అయితే తన తల్లి గురించి ఏ సమాచారం లేదని ఆందోళనకు గురైన ఆమె కుమారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు."నిర్బంధ శిబిరం నుంచి విడుదలయ్యాక సుప్రీంకోర్టు ఇచ్చిన షరతులను పాటిస్తూ నా తల్లి జీవిస్తోంది. కానీ, ఇటీవల స్టేట్‌మెంట్ నమోదుచేయాలంటూ మా అమ్మను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. అక్కడికి వెళ్లిన ఆమె మళ్లీ తిరిగి రాలేదు. తన కోసం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన ఆమెను కలుసుకోలేకపోయాను. నా తల్లికి సంబంధించిన కేసు ఇంకా సుప్రీంకోర్టులో పెండింగ్‌లోనే ఉందని పోలీసులకు చెప్పేందుకు ప్రయత్నించా. అయినప్పటికీ ఆమెను విడుదల చేసేందుకు వారు నిరాకరించారు. మా అమ్మ ఎక్కడుందో తెలియడం లేదు. తనని కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నా" అని బాధితుడు పిటిషన్‌లో పేర్కొన్నాడు.

## జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం: సీఎం చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

## భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి: పీయూష్ గోయల్



న్యూఢిల్లీ : ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు.ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు.ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు. ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు.ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

## జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్: మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం: విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?" అని ప్రశ్నించారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. "ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది" అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన



పునరుద్ఘాటించారు.

# పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపు పై ఆయిల్ పామ్ రైతులు ధర్నా.

**కేంద్ర ప్రభుత్వం విధానాలతో నష్టపోతున్న ఆయిల్ పామ్ రైతులు..**

**ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..**




**ద్వారకాతిరుమల/ఎం. నాగులపల్లి(జూన్ 2):**
కేంద్ర మోడీ ప్రభుత్వం పామాయిల్ దిగుమతి సుంకం 20 శాతం నుండి 10 శాతం కు తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లో ఆయిల్ పామ్ గెలల కాటా వద్ద ఆయిల్ పామ్ రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయిల్ పామ్ గెలలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఫ్యాక్టరీ యాజమాన్యాలు గెలలు ఏరివేత అపాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగులో దేశంలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు.ముడి పామోలిన్ పై దిగుమతి సుంకం భారీగా తగ్గించడం వలన ఆయిల్ పామ్ గెలల ధర భారీగా తగ్గి ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. టన్ను ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తికి రూ.22 వేలు ఖర్చు అవుతుందని, 2017లోనే కేంద్ర ధరల నిర్ణయాయక సంఘం (సి ఎ సి పి) టన్ను గెలలకు ఉత్పత్తి ఖర్చు రూ.10,035 లెక్క వేయగా ఎనిమిదేళ్ల కాలంలో మరో రూ.12 వేలు పెరిగిందన్నారు. ప్రస్తుతం ధర రూ.20,290 నుండి రూ.18,860 తగ్గిందని ఈ ధర మరో రూ.2వేలు పైగా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఉత్పత్తి ఖర్చులు కూడా రాక నష్టపోతున్న ఆయిల్ పామ్ రైతులు మరిన్ని నష్టాల్లో కూరుకుపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర మోడీ ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గింపు పై పునరాలోచన చేయకుంటే ఆయిల్ పామ్ రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, మండల అధ్యక్షులు బోయపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ఎం. నాగులపల్లి ఆయిల్ పామ్ గెలల కాటా వద్ద రైతులు తెచ్చిన గెలలను పచ్చి గెలల పేరుతో ఏరివేయడం దారుణమని విమర్శించారు. ఆయిల్ పామ్ గెలల ఏరివేత ఆపాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఫ్యాక్టరీ ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూంపాటి మురళీ, ఎం. దొరబాబు, గారపాటి సత్యనారాయణ, మార్ని దుర్గారావు పలువురు ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**( ఏలూరు)**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలూరు నందు సోమవారం జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించబడినది దీనిలో దివిస్ లేబరేటరీ సంస్థ పాల్గొన్నది ఈ జాబ్ మేళాకు మొత్తం 35 మంది అభ్యర్థులు పాల్గొన్నారు పరీక్ష మరియు ఇంటర్వ్యూలను సంస్థ ప్రతినిధి శ్రీ రాజేష్ మరియు కళాశాల కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీ కే రమేష్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జెకేసి కోఆర్డినేటర్ శ్రీమతి టీవీఎస్ పద్మావతి సమన్వయకర్తగా వ్యవహరించారు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ కృష్ణ చైతన్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు




# పీజీ ఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలి

బాపట్ల,జూన్ 02 ( రాయల్ జర్నలిజం) పీజీ ఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల రూపంలో కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 142 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారమైతే అర్జీదారులకు లిఖిత పూర్వకంగా ధృవీకరణ పత్రాలను ఇవ్వాలన్నారు. తెలుగు భాషలోనే వాటిని జారీ చేయాలన్నారు. పరిష్కారమైన వాటిని నిబంధన ప్రకారం ఫోటోలతో అప్లోడ్ చేయాల న్నారు. యోగాంధ్ర కార్యక్ర మాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 7వ తేదీ వరకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన 15 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహిం చాలన్నారు. విజేతలైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపాల న్నారు. యోగాంధ్ర కార్యక్రమా లు జిల్లాలో జయప్రదంగా నిర్వహించా లన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అనుమానం ఉన్న వారంతా పరీక్షలు చేయించుకోవచ్చున్నారు. అదే క్రమంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.






# అర్జీలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాలి

**బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి**




బాపట్ల,జూన్ 02( రాయల్ జర్నలిజం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారులు వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. భూవివాదాలు, కుటు ంబ కలహాలు, ఆస్థి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబందించిన మోసాలు ఇతర పలు సమస్యల పై వచ్చిన 44 అర్జీల పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాది దారులు ఇచ్చిన అర్జీల పై తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టపరిధిలో పరిష్కరి ంచాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు



# ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలి

- చిన్న ఆగిరిపల్లి గ్రామంలో హెచ్ ఓ లాండ్స్ మరియు అసైన్డ్, సీలింగ్ భూములలో సాగు చేసుకునే పేదలకు పట్టాలివ్వాలి
- కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి.
- చిన్న ఆగిరిపల్లి లో ఉన్న హెచ్.ఓ లాండ్స్ కు సాగు పట్టాలి ఇవ్వాలివ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీ వెంకటేశ్వర్లు డిమాండ్

**అగిరిపల్లి(జూన్ 2):**
పేదల భూములు భూస్వాములు కట్టబెట్టే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు సోమవారం నాడు ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మరియు చిన్న ఆగిరిపల్లి భూ పోరాట కమిటీల ఆధ్వర్యంలో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిలో నాగల కట్టే, దుక్కు దున్ని విత్తనాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి వెంకటేశ్వర్లు హాజరైనారు. అనంతరం భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో భూ పోరాట నాయకులు అర్జున్ రావు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదలకు చెందిన అసైన్డ్, సీలింగ్ మరియు 16 రకాల ప్రభుత్వ భూములను భూస్వాములకు కార్పొరేట్ అధినేతలు అదాని, అంబానీ కంపెనీలకు కట్టబెట్టే విధంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం జరుగుతుందన్నారు ఇప్పటికే సంవత్సరం పైగా నుండే ఆ ప్రాంతంలో ఉద్యోగులు కార్మికులు పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు.కోస్తా ఆంధ్ర, గోదావరి జిల్లాలు, రాయలసీమ ప్రాంతాలలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నాయని మండిపడ్డారు. భూముల లేని పేదలు భూమి కావాలని పోరాడుతుంటే వారిపై అక్రమ కేసులు పెట్టి భూస్వాములకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భూములేక ఒకపక్క పేదల అల్లాడుతుంటే మరోపక్క కార్పొరేట్ కంపెనీలకు 99 ఏళ్లుకు ప్రభుత్వ భూములను లీజుకి ఇచ్చే పేదల జీవితాలతో ఆడుకుంటున్నాయని



విమర్శించారు. ఈ 99 ఏళ్ల లీజు విధానాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మరో ప్రక్క భూమి లేక పేదలు రోజువారి వ్యవసాయ పనులు కూలి పనులకు వెళ్తూ జీవితాన్ని వెల్లదిస్తుంటే మరోపక్క కూటమి ప్రభుత్వం భారాలు వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భూమి పంచాలన్న కోనే రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ఆర్థికవేత్తలు, మేధావులు ప్రజలు అడుగుతున్న కూటమి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజల నోళ్ళల్లో మన్ను కొట్టే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో వచ్చిన ప్రతి రాజకీయ పార్టీ పేదల కోసమే పాటుపడుతున్నామంటూ ఆర్భాటంగా ప్రచారం చేయడం తప్ప పేదలకు సెంటు జాగా కూడా పంచిన చరిత్ర లేదని తెలిపారు. ఎర్రజెండా, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములను పేదలకు పంచమి చరిత్ర ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజన్2047 లో భూ పంపిణీ లేదని తెలిపారు. మరోపక్క రాష్ట్ర ముఖ్యమంత్రి భూ సమస్యలు పరిష్కరిస్తామంటూ ఆర్భాటంగా ప్రచారం చేయడంతో పాటు పేదలకు చెందిన భూములను గుంజుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గత పాతకాలం నుండి ఈ ప్రాంతంలో దళితులు, పేదలు ఈ హెచ్ఓ లాండ్స్ మరియు అసైన్మెంట్, సీలింగ్ భూముల కోసం పోరాడుతున్న రెవెన్యూ శాఖ అధికారులు మొద్దు నిద్రపోతున్నారని విమర్శించారు. జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు కలుగజేసుకొని పేదలకు చెందిన ప్రభుత్వ భూములను పంచాలని ఈ భూములను సాగు చేస్తున్న వారికి సాగు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే ఈ భూములలో కంది, మినుము, జాడు, పెసర తదితర పంటలు వేసి పేదలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి భూములపై కార్పొరేట్ కన్ను పడిందని దీన్ని కాపాడుకోవాల్సిన అవసరం పేదలపై ఉందని తెలిపారు. కార్పొరేట్ కనుసనల్లో భూమి కోల్పోయే ప్రమాదం ఉందని దీనిని కాపాడుకోవడంతోపాటు భూస్వాములకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని తెలిపారు. ఈ ఉద్యమంలో పేదలు ఐక్యంగా ఉండాలని ఈ భూమి సాధించుకునే అంతవరకు మక్కువైన దీక్షతో పోరాటం చేయాలని తెలిపారు.అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మరియు సిఐటియు జిల్లా నాయకులు జి రాజు మాట్లాడుతూ పేదలకు చెందిన హెచ్ ఓ లాండ్స్ గత 2007 నుంచి వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో ఈ భూముల కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఈ భూముల సర్వే నెంబర్స్ 3/1,2,3 4/6, 6/5, 12/13, 14/4,5,6, 35/4, 36/1,2,4,6 38/4,5 80/1 లలో సుమారు 40 ఎకరాలు పైగా ప్రభుత్వ భూమి ఉందన్నారు ఇప్పటికే ఈ భూముల్లో ఉన్న తాటాకు వివిధ పంటల ఫల సహాయం పేదలు సాగు చేసుకుని పొందుతున్నారని తెలిపారు. నేడే ఈ భూముల్లో దుక్కి దేనిని గింజలు వేయడంతో పాటు రాబోయే కాలంలో ఈ భూమి లో వివిధ రకాల పంటలు వేసి సాగు చేస్తామని ప్రభుత్వాన్నికి తెలిపారు. మండల,జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు భూస్వాములు తొత్తులుగా వ్యవహరించకుండా పేదల పక్షాన ఉండాలని కోరారు. ఇప్పటికే ఆగిరిపల్లి మండలంలో రి సర్వే పేరుతో ప్రభుత్వ భూములను భూస్వాములకు కట్టబెట్టే విధంగా రెవెన్యూ యంత్రంగం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. తోటపల్లి చిన్న ఆగిరిపల్లి, వట్టిగుడిపాడు, ఈదులగూడెం తదితర గ్రామాలలో అసైన్డ్ ప్రభుత్వ భూములు భూస్వాములు కను సన్నాల్లో ఉన్నాయని వాటిని వెంటనే రెవిన్యూ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. భూ చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే భూస్వాములకు తొత్తులుగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. వేలాది ఎకరాల భూములను అటవీ భూములను భూస్వాములకు కట్టబెట్ట విదంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రానున్న కాలంలో ఈ ప్రాంతంలో భూమి కోల్పోయిన పేదలకు వ్యవసాయ కార్మిక సంఘం అండగా ఉంటుందని వారి భూముల కోసం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆస్కార్ అప్పలస్వామి జిల్లా సీనియర్ నాయకులు సత్తుకోటేశ్వరరావు భూ పోరాట నాయకులు అర్జున్ రావు, తాడి కుమారి, కారుకొండ శకుంతలా దేవి, జంగం మరియమ్మ, కురాటి అరుణ, జంగం వాణి, జంగం సుబ్బారావు, జంగం రంగారావు, నువ్వల బసవయ్య, బొంతు రామమోహనరవు, జంగం అనిల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినంగా జూన్ 4 పోస్టర్ ఆవిష్కరణ



సీతానగరం( రాయల్ జర్నలిజం) కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తి గా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైఎస్సార్‌సీపీ నేతలుధ్వజమెత్తారు.సోమవారం కోరుకొండ, సీతానగరం మండల కేంద్రాలలో వేరువేరు చోట్ల పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 4న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులు కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదైనా ప్రజలకు నమ్మించి ఓట్లు వేయించుకుని,సూపర్ 6 పథకాలు అమలు చేయకుండా ప్రజలను నట్టేట ముంచిందన్నారు.గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి చరిత్ర సృష్టిస్తే, దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ,అరాచక పాలనను ఏడాదిలోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారన్నార.ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం చేపడుతున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల నాయకులు జడ్పిటిసి కర్రీ నాగేశ్వరరావు,క్రొవ్విడి సత్రాజు,నక్క రాంబాబు, కొండపల్లి దుర్గారావు, అడపా కనకరాజు,తాడి హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, పోసారావు,బోరుసు బద్రి, బుల్లి నాయుడు, సీతానగరం మండల నాయకులు ఎంపీపీ గుర్రాల జోష్ణ,గంటా శ్రీను, కారుటూరి హరిబాబు, డాక్టర్ బాబు,పెందుర్తి దాసు, కొండ్రపు ముత్యాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.


# రేషన్ షాపులను పున : ప్రారంభం: ఎమ్మెల్యే బత్తుల



సీతానగరం( రాయల్ జర్నలిజం) రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1 నుండి రేషన్ షాపులను పున : ప్రారంభం రాయనగరం నియోజకవర్గంలోని రాజానగరం మండలం, కోరుకొండ మండలం, సీతానగరం మండలాల్లో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రేషన్ షాపులను పున : ప్రారంభించారు. ఈ సందర్భంగా 65 సంవత్సరాలు దాటిన వృద్దులకు అలాగే వికలాంగులకు వారి ఇంటి వద్దకు స్వయంగా ఎమ్మెల్యే బత్తుల తీసుకువెళ్లి సరుకులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ, ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు.ఉదయం 8 గం.ల నుంచి 12.గం.ల వరకు అలాగే సాయంత్రం 4గం. ల నుండి 8 గం.ల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద సరుకులను ఇస్తారని .దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంది. అంతేకాకుండా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించింది.ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని బత్తుల తెలిపారు.

# వైసిపి యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా ఆరె చిన్ని

## చిన్నిని అభినందించిన పలువురు నాయకులు




రాజమహేంద్రవరం( రాయల్ జర్నలిజం) : వైసిపి యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఆరె చిన్నిని మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అభినందించారు. పార్టీ సిటీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో చిన్నికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, భరత్ అభినందించారు. దళిత వర్గానికి చెందిన చిన్నిని రాష్ట్ర వైసిపి యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమించడం ద్వారా రాష్ట్ర కమిటీలో తూర్పు గోదావరి జిల్లానుంచి చోటు కల్పించిన వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే పార్టీకి మంచి పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన సూచించారు. యువజన , విద్యార్థి సమస్యలపై పోరాటం చేయాలన్నారు. చిన్ని మాట్లాడుతూ తనకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి, జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు తెచ్చేవిధంగా నడుచుకుంటానని అన్నారు. బిసి జేఏసీ రాష్ట్ర నాయకులు మార్గాని నాగేశ్వరరావు, వైఎస్ఆర్సిపి మాజీ ఫ్లోర్ లీడర్ గుత్తుల మురళీధర్, వైఎస్ఆర్సిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, వైసిపి నాయకులు దాసి వెంకట్రావు, మజ్జి అప్పారావు, కాటం రజినీకాంత్, సప్పా ఆది నారాయణ, సంకీస భవాని ప్రియ, బిల్డర్ చిన్న,చవ్వాకుల సుబ్రహ్మణ్యం,తదితరులు చిన్నిని అభినందించారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలి: రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్

(పెద్దాపురం, ( రాయల్ జర్నలిజం) )సామర్లకోట రైల్వే స్టేషన్‌లో సోమవారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రైల్వే శాఖ ఆదేశాల మేరకు స్వచ్ఛ దివస్ నిర్వహించినట్లు స్టేషన్ మేనేజర్ రమేష్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రమేష్ కోరారు. స్టేషన్ ప్రాంగణంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. రైల్వే స్టేషన్ సిబ్బంది, కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు పాల్గొన్నారు.



# వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ భరత్

రాజమహేంద్రవరం ( రాయల్ జర్నలిజం) :జూన్ 4వ తేదీన జరగబోయే వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ ను స్థానిక వి ఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్. వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా భరత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెనాలిలో యువకులపై విచక్షణారహితంగా లాఠీలతో కొట్టిన ఘటన గడవకముందే అదే తెనాలిలో ఒక గోల్డ్ స్మిత్ ని కూడా వేధించడం వలన అతడు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన చెందారు. అసలు రాష్ట్రంలో జరుగుతున్న తీరు దారుణంగా ఉందన్నారు. పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఏమిటని భరత్ నిలదీశారు. ఇక కోర్టులెందుకన్నారు. నిజంగా తప్పుచేస్తే కోర్టులో నిరూపించి అవసరమైతే ఉరి శిక్ష వేయండి అంతేకాని, ఇలా రోడ్డుమీద చిత్రవధ చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎండియు ఆపరేటర్లతో చేసుకున్న ఒప్పందం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ రద్దు చేసి, సరుకులకు రేషన్ షాపుల దగ్గరకే రమ్మనడం శోచనీయమని భరత్ విమర్శించారు. రేషన్ షాపుల దగ్గరకు కూడా వెళ్లకుండా ప్రజలను సోమరుపోతులను చేసేశారని కొందరు కుహనా మేథావులు చర్చలు పెట్టిమరీ చెప్పడం వింతగా ఉందన్నారు. నేరుగా ఇంటికే రేషన్ అందించే విధంగా ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారని, ఒకవేళ ఇంటింటికి కాకపోయినా వీధి చివర వాహనం ఆపి ఇస్తే తప్పేంటని ఆయన నిలదీసారు. రేషన్ షాపుల దగ్గర క్యూ కట్టాల్సిన దుస్థితి కల్పించడం ఎంతవరకు సమంజసమని భరత్ ప్రశ్నించారు. రేషన్ షాపుల దగ్గరకు వచ్చి ప్రజలు ఏవిధంగా ఇక్కట్లకు గురవుతున్నారో ఒకసారి గమనించాలని క్లిప్పింగ్స్ ను భరత్ ప్రదర్శించారు. పెద్ద పెద్ద క్యూలైన్లు, గాలి ఆడక విసురుకోవడం, ఎండలో నిలబడ్డం వంటి ఘటనలు చూస్తున్నామన్నారు ముందు ముందు ఇంకా ఎలాంటి ఇబ్బందులు పడతారోనన్నారు. ఇప్పటికే కరోనా కేసులు చూస్తున్నామని, ఇంకా పెరిగితే ఎలాంటి పరిస్థితులు నెలకొంటాయో ఒకసారి గమనించాలన్నారు. ప్రజలకు సౌకర్యంగా ఉన్న ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ కోసం న్యాయపరమైన పోరాటం చేస్తామన్నారు. ఒకప్పక ప్రజల సౌకర్యం తీసేసి, మరోపక్క ఎండియు ఆపరేటర్లను రోడ్డున పడేశారని భరత్ విమర్శించారు. కోర్టులో గడువు కోరే స్థాయికి ప్రభుత్వ న్యాయవాదులు వచ్చారంటే ఈ అంశం ప్రభుత్వానికి చెంప పెట్టులాంటిదన్నారు. ఇక రాష్ట్రంలోని 175నియోజక వర్గాల్లో జూన్ 1వ తేదీన రేషన్ షాపులు తెరుచుకుంటే, రాజమండ్రిలో మాత్రం తెరవలేదని భరత్ ఎద్దేవా చేసారు. కారణం ఏంటని ఆరా తీస్తే, ఎమ్మెల్యే కొడుకు పుట్టినరోజుకు వెళ్లారని వచ్చేవరకు రేషన్ షాపులు తెరుచుకోలేదని తెల్సిందన్నారు. మరీ ఇంత ఘోరమా అని ఆయన వాపోయారు. లక్షలమంది మహిళలున్న రాజమండ్రిలో ఒకటో తేదీన రేషన్ తీసుకోవాలని అనుకుంటారని ఎమ్మెల్యేకి తెలీదా, రాజమండ్రి మీ సొంత జాగీరు అనుకుంటున్నారా మీరు ఊళ్ళో లేకపోతె రేషన్ షాపులు తీయకూడదా ? మరీ ఇంత అన్యాయమా, ఇదేమన్నా రాచరికమా అని భరత్ నిలదీశారు. డిప్యూటీ సీఎం ఇలాఖాలో మంత్రి ఎక్కడ నుంచో వచ్చి రేషన్ షాపులు ప్రారంభిస్తే, ఇక్కడ ఎందుకు ప్రారంభించకుండా చేసారు అని భరత్ సూటిగా ప్రశ్నించారు. మద్యం షాపుల మాటున పర్మిట్ లేని రూములు పెట్టి తాగిస్తున్నారని భరత్ విమర్శించారు.




రాజమండ్రి నగరంలో తాడితోట తదితర ప్రాంతాల్లో మద్యం షాపుల పక్కన భాగోతం అంటూ ఆయన క్లిప్పింగ్స్ చూపించారు. ఇక్కడే కాకుండా రాష్ట్రంలో ఇలా 60వేల బెల్ట్ షాపులున్నాయన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా యువతను మద్యం మత్తులో ఉంచుతున్నారని భరత్ అన్నారు. గుంటూరు లోని పొన్నూరు రోడ్డులో ఫైర్ స్టేషన్ దగ్గర మద్యం తగిన వారి తీరుని క్లిప్పింగ్స్ ప్రదర్శించారు. ఇలా చేస్తూ మంచి ప్రభుత్వం అని చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేసారు. రాజమండ్రిలో పర్మిట్ లేని మద్యం రూములన్నీ మూసివేయించాలని ఎక్సయిజ్ అధికారులను భరత్ డిమాండ్ చేసారు. లేకుంటే మేమే వెళ్లి బంద్ చేయిస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్లపై తాగించి అల్లరిచేయిస్తే ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని, ఇది పద్దతి కాదని అనిపించడం లేదా అని భరత్ ప్రశ్నించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వక ఇవ్వక ఇన్నాళ్లకు ఇచ్చారని, అయితే ఐదు లక్షల మంది ఆశావహులు పరీక్షలు రాయబోతున్నారని, కనీసం 90రోజులు సమయం ఇవ్వాలని అడిగితె, 40రోజుల్లో పరీక్ష పెట్టేస్తే ఎలాగని భరత్ ప్రశ్నించారు. సమయం ఇవ్వకుండా ఇలా చేయడం దారుణమన్నారు. సమయం ఇవ్వకపోతే మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆశావహులు ఏదో పనిచేసుకుంటూ ఉంటారని, సమయం ఇవ్వకుండా చేస్తే, వాళ్ళు పరీక్షలు ఎలా రాస్తారని ఆయన ప్రశ్నించారు. మూడు నెలల సమయం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు.ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలు ఊదరగొట్టారని, అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా అమలు చేయకపోవడంతో ఏ వర్గం ప్రజలూ సంతోషంగా లేరని భరత్ పేర్కొన్నారు. ప్రజలను నమ్మించి, వంచించి అధికారం పీఠం ఎక్కారని ఆయన పేర్కొన్నారు. అందుకే జూన్ 4న వెన్నుపోటు దినం గా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. పార్టీ నాయకులూ, కార్యకర్తలు, ప్రజలు హాజరు ఈ ఆందోళనలో పాల్గొనాలని కోరారు.

# ప్రజలకు నచ్చిన సమయంలో రేషన్ బియ్యం తీసుకోవచ్చు

- ఎండీయూ వాహనాల రేషన్ అక్రమాలకు ఇక చెక్
- వైసీపీ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకే రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ
- రేషన్ దుకాణాలపై అధికారుల నిఘా ఉంటుంది
- వికలాంగులకు... 65 ఏళ్ళు దాటిన వారికి ఇంటికే బియ్యం
- సన్నబియ్యం ఇస్తానన్న సన్నాసి ఇవ్వలేదు
- కూటమి అలాంటి హామీలు ఇవ్వదు
- ఎండీయూ ఆపరేటర్లపై సీఎం, డిప్యూటీ సీఎం నిర్ణయం
- రేషన్ దుకాణాలు ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం ( రాయల్ జర్నలిజం) ప్రజలకు అనుకూలమైన సమయంలో రేషన్ బియ్యం తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 29,760 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ( వాసు) చెప్పారు. సోమవారం సిటీలోని రేషన్ దుకాణాల్లో బియ్యం పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. తోలుత 11వ వార్డులో తోట కిరణ్ రేషన్ దుకాణంలో ప్రజలకు కూటమి నాయకులు మజ్జి రాంబాబు, కురగంటి సతీష్, జామి సత్యనారాయణ,ఆర్డీవో కృష్ణ నాయక్, అర్బన్ తహశీల్దార్ లతో కలిసి బియ్యం పంపిణీ ప్రారంభించి అనంతరం ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, వికలాంగులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ గతంలో ఎండియూ వాసనాల ద్వారా ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీ పేరుతో వైసీపీ నాయకులు రైస్ మాఫియాకు తెరలేపారని దానికి అడ్డుకట్ట వేసేందుకే ప్రజల కోరిక మేరకుకూటమి ప్రభుత్వం రేషన్ దుకాణాలు తిరిగి పునరుద్ధరించి ప్రతినెలా ఒకటి నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ చేయిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ దుకాణాల్లో రేషన్ బియ్యం ఇస్తారని ఆయన తెలిపారు. ప్రజలు తమకు అనువైన వేళల్లో వెళ్ళి తెచ్చుకోవచ్చని, గతంలో మాదిరి ఎండియూ వాహనం ఎప్పుడు వస్తుందా అని పనులు మానుకుని ఇళ్ళవద్ద వేచి ఉండనవసరం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. అప్పుడు ఎండియూ వాహనం వచ్చినా సర్వర్ పని చేయడం లేదని రేషన్ ఇవ్వకుండా వెళ్ళి పోయేవారని ఆయన ఆరోపించారు. ఎండీయూ వాహనాల పేరుతో వైసీపీ రైస్ మాఫియా బియ్యం పక్కదారి పట్టించి కోట్లాది రూపాయలు దోచుకున్నారని ఆయన ఆరోపిం చారు. ఆ రైస్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజల కోరిక ప్రకారం



మళ్ళీ రేషన్ దుకాణాల్లో రేషన్ పంపిణీ చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. 65 సంవత్సరాలు దాటిన వృద్ధులు, వికలాంగులకు 5వ తేదీలోగా ఇంటికి వెళ్ళి రేషన్ అందచేస్తారని అన్నారు. వైసీపీ వారిలా హామీలు ఇవ్వబోమని, గతంలో సన్నబియ్యం ఇస్తానన్న సన్నాసి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు రేషన్ దుకాణాల్లో సర్వర్ పని చేయకపోయినా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా వారి ఫోటో తీసుకుని రేషన్ ఇచ్చి పంపిస్తారని తర్వాత దానికి సంబంధించిన ప్రక్రియ పూర్తి చేస్తారని ఆయన చెప్పారు. రేషన్ దుకాణాల్లో అక్రమాలు జరగకుండా ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయి అధికారుల నిఘా ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎవరి పొట్ట కొట్టదని, ఎండీయూ ఆపరేటర్ల వినతిని ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పరిశీలించి ఏ నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తారని ఆయన అన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా మళ్ళీ రేషన్ దుకాణాలు పునరుద్ధరించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన 1వ వార్డు లాలా చెరువు రేషన్ షాపు నెం.69, 46వ వార్డు రామదాసు పేట 62 నెం.రేషన్ డిపో, 36వ వార్డు తుమ్మలావ 24వ నెం.షాపు, 13వ వార్డు అంబేద్కర్ నగర్ షాప్ నెం.90 లను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రేషన్ దుకాణాలను ప్రారంభించి రేషన్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో 11వ డివిజన్ ఇంచార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వి రామారావు, జిల్లా అధ్యక్షులు జామి కృష్ణ, గౌరవ అధ్యక్షులు బత్తిన నారాయణ రావు, రాజమహేంద్రవరం అర్బన్ అధ్యక్షులు నమ్మి వెంకటేశ్వరావు, కార్యదర్శి కె రమేష్, కోశాధికారి కె ఆదిరాజు, జాయింట్ సెక్రటరీ పుల్లూరి శ్రీను, చల్లా వెంకటేష్, రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ మీదుగా బుల్లెట్ ట్రైన్.. ఈ రూట్‌లోనే, భూసేకరణకు రెడీ.. ఆ జిల్లాకు మహర్దశ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ గుండా బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. చెన్నై నుండి మైసూరు వరకు 463 కిలోమీటర్ల మేర బుల్లెట్ రైలు మార్గాన్ని కేంద్రం ప్రతిపాదించింది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లాలో 77 కిలోమీటర్ల మేర పలమనేరు, బంగారుపాళ్యం మీదుగా రైలు మార్గం వెళ్లనుంది. పలమనేరు దగ్గర ఒక స్టాపింగ్ ఉండేలా ప్రణాళికలు చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు 41 గ్రామాల పరిధిలో భూసేకరణ పనులు చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ మీదుగా బుల్లెట్ ట్రైన్ పరుగులు తీయనుంది. మైసూరు వరకు బుల్లెట్ ట్రైన్‌తో పాటుగా చెన్నై నుంచి బెంగళూరుకు ఎక్స్‌ప్రెస్ వే రానున్నాయి. ఈ క్రమంలో కేంద్రం ఆదేశాలతో సర్వే, భూసేకరణ పనులు మొదలయ్యాయి. నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా భూసేకరణ కూడా చేస్తున్నారు. కేంద్రం చెన్నై-మైసూరు మధ్య బుల్లెట్ రైలు 463 కి.మీ దూరం ప్లాన్ చేస్తున్నారు. ఈ మేరకు చిత్తూరు జిల్లాలో 77 కిలోమీటర్ల మేర పలమనేరు, బంగారుపాళ్యం మీదుగా వెళ్తుంది. ఈ రైలు మార్గంలో మొత్తం తొమ్మిది స్టాపింగ్‌లు ఉండేలా ప్లాన్ చేస్తున్నారు.. అందులో పలమనేరు మండలంలోని 190-రామాపురం దగ్గర ఒక స్టాపింగ్ ఉంటుందని చెబుతున్నారు.ఈ మేరకు ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి %చీనూ=జూ% జీఎం నిషాంత్ సింఘాల్ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. చిత్తూరు జిల్లాలో అధికారులు 41 గ్రామాల పరిధిలో భూమిని సేకరిస్తున్నారు. దాదాపు 876 మంది రైతుల నుండి భూమిని సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం ఇప్పటికే సర్వే చేసి ఆయా భూముల్లో రాళ్లు కూడా పాతుతున్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని జల్లిపేట, కూర్మాయి, మొరం, కొలమాసనపల్లె, పలమనేరు, పెంగరగుంట, సముద్రపల్లె వంటి ఊర్లలో భూసేకరణ చేస్తున్నారు. బైరెడ్డిపల్లె మండలంలో కంభంపల్లె, శెట్టిపల్లె, బేలుపల్లె, ఆళ్లపల్లె, లక్కనపల్లె ఊర్లలోకూడా భూసేకరణ, లైన్ అలైన్‌మెంట్ పనులు చేపట్టారు. ఈ మేరకు ప్రాజెక్ట్ కోసం సర్వే, భూసేకరణ మొదలుపెట్టారని చెబుతున్నారు అధికారులు.కేంద్రం దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్లను నడపాలని ప్లాన్ చేస్తోంది.. ఈ మేరకు ఆయా రూట్లలో సర్వేలు కూడా చేయించింది.. ప్రస్తుతం భూ సేకరణ పనులు మొదల య్యాయని చెబుతున్నారు. ఇప్పటికే ముంబై నుంచి అహ్మదాబాద్ వరకు నడిచే బుల్లెట్ రైలు పనులు వేగవంతం చేశారు. ఈ మేరకు బుల్లెట్ రైలు దూసుకెళ్లే 300 కిలోమీటర్ల వయాడక్ట్ (రైల్వే బ్రిడ్జి) పనులు పూర్తయ్యాయి. ఈ బ్రిడ్జికి సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియోను షేర్ చేశారు.

## వరదల్లో ఈ పిచ్చి పనులు ఏంటి మాస్టారూ..! కొంచెం పట్టు జారిన బాడీ గల్లంతే..



న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రాల్లో జూన్ నెల ఆరంభంలోనే వరుణుడు ప్రతాపం చూపించాడు. ఈశాన్య రాష్ట్రాల్లో కురుస్తోన్న భారీ వర్షాలు, పొటెత్తుతున్న వరదలతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. 34మందికి పైగా చనిపోగా వంతెనలు, రోడ్లు కొట్టుకుపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలనుంచి వందల కుటుంబాలను రిలీఫ్ క్యాంపులకు తరలించారు. అస్సాం, మణిపూర్, త్రిపుర సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటంతో జనజీవనం స్తంభించింది.ఇంతలోనే అరుణాచల్ ప్రదేశ్‌లో ఓ వ్యక్తి ప్రాణాలు పణంగా పెట్టి నది దాటుతున్న వీడియో వైరల్ గా మారింది.. దీనిని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు షేర్ చేశారు.. రుతుపవనాలు చురుకుగా కదులుతుండడంతో అరుణాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ వ్యక్తి ఉధృతంగా ప్రవహిస్తున్న నదిని దాటేందుకు యత్నించాడు.. ఈ వీడియో షేర్ చేస్తూ కిరణ్ రిజిజు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.. ప్రభుత్వం అవసరమైన సాయం అందిస్తున్నది చెప్పారు.. నెట్టింట ఈ వీడియో వైరల్‌గా మారింది..

## భద్రాచలం ఆలయంలో అపచారం.. ఏంటి రామా ఇది..!



హైదరాబాద్: దక్షిణ అయోధ్య భద్రాచలం ఆలయంలో అపచారం జరిగింది. స్వామివారి శేషవస్త్రాలు విక్రయించే దుకాణంలో అన్యమత ప్రచార సంచుల్లో వస్త్రాలు అందజేయడం భక్తులను ఆందోళనపరుస్తుంది. ఈ ఘటన ఆంజనేయస్వామి ఆలయం పక్కన చోటుచేసుకుంది. గుంటూరుకు చెందిన భక్తులు ఫిర్యాదు చేయగా, ఆలయ సిబ్బంది సంచులను తొలగించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దుకాణ నిర్వాహకులు తెలియదని చెప్పగా, ఈఓ రమాదేవి స్పందించలేదు. ఇది ఆలయ పవిత్రతకు భంగం కలిగించింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో చోటుచేసుకున్న ఓ ఘటన భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. స్వామివారికి సమర్పించిన శేషవస్త్రాలు కొనుగోలు చేస్తే దైవ కటాక్షం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయితే.. దేవస్థానం నుంచి హక్కులు పొంది శేషవస్త్రాలు విక్రయించే ఓ దుకాణంలో.. ఆదివారం అన్యమత ప్రచారానికి సంబంధించిన సంచుల్లో వస్త్రాలు పెట్టి విక్రయించడం తీవ్ర కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామం ఆలయ పవిత్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.భక్తులు రామయ్య దర్శనానికి వచ్చినప్పుడు తమ మొక్కులలో భాగంగా సీతారాములకు నూతన వస్త్రాలను సమర్పిస్తుంటారు. ఈ వస్త్రాలను సేకరించి.. ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న ప్రత్యేక దుకాణంలో విక్రయిస్తుంటారు. ఈ దుకాణం నిర్వహణకు ఒక వ్యాపారి ఆలయానికి ఏటా రూ.50 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే.. ఈ దుకాణంపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే అన్యమత ప్రచార సంచులను ఏదో ఒక విధంగా భక్తులకు అంటగట్టి అపచారం చేస్తున్నారనే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది ఆలయ నియమ నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా, భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా భావిస్తున్నారు.ఆదివారం ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన కొందరు భక్తులు శ్రీరామయ్య దర్శనానికి వచ్చి.. రూ.1,100 చెల్లించి రెండు శేషవస్త్ర చీరలను కొనుగోలు చేశారు. దుకాణంలో పని చేస్తున్న సిబ్బంది వాటిని రెండు సంచుల్లో పెట్టి భక్తులకు అందజేశారు. కొద్దిసేపటి తర్వాత ఆ సంచులపై అన్యమత ప్రచార స్లోగన్ ఉండటం చూసి భక్తులు అవాక్కయ్యారు. ఇదేంటని దుకాణదారుడిని అడిగితే సరైన సమాధానం రాలేదని.. దీంతో తమకు ఎదురైన చేదు అనుభవం గురించి ఆలయ అధికారికి ఫిర్యాదు చేసినట్టు భక్తులు తెలిపారు.సమాచారం అందుకున్న ఆలయ సిబ్బంది వెంటనే దుకాణాన్ని పరిశీలించారు. అక్కడ కొన్ని సంచులపై నిజంగానే అన్యమత ప్రచార స్లోగన్‌లు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఆ సంచులను అక్కడి నుంచి తొలగించినట్టు సమాచారం. ఈ విషయమై దుకాణ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ వద్ద ఉన్న అన్ని సంచులపై దేవస్థానం చిత్రాలే ఉంటాయని.. అన్యమత స్లోగన్ ఉన్న సంచులు తమకు తెలియకుండా ఎలా వచ్చాయో కూడా అర్థం కావడం లేదని వివరణ ఇచ్చారు.ఆలయ సిబ్బంది మాత్రం ఒకటి, రెండు సంచులపై మాత్రమే అన్యమత ప్రచార స్లోగన్ ఉన్నాయని.. వాటిని తొలగించామని, అవి ఎలా వచ్చాయో తెలుసుకుంటామని చెప్పారు. ఆలయ ఈఓ రమాదేవిని మీడియా ప్రతినిధులు వివరణ కోరేందుకు ఫోన్ ద్వారా సంప్రదించగా.. ఆమె స్పందించలేదు. ఈ ఘటన ఆలయ భద్రత, పర్యవేక్షణపై మరింత పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తోంది.

## తిరుమల శ్రీవారికి విజయవాడ భక్తురాలి పెద్ద మనసు.. భక్తుల కోసం ఉచితంగా!



అమరావతి : తిరుమల శ్రీవారికి భక్తులు విరాళాలు సమర్పించడం ఆనవాయితీ. తాజాగా విజయవాడకు చెందిన భక్తురాలు అన్నప్రసాదం ట్రస్టుకు పది లక్షల రూపాయల విరాళం అందజేశారు. అంతేకాదు, పల్లవరాణి సామవై విగ్రహాన్ని ప్రతిష్ఠించిన సందర్భంగా ఆలయంలో సహస్రకలశాభిషేకం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవంలో పలువురు అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. ఈ విశేషాలు తిరుమల కొండపై భక్తి శోభను నింపాయి.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి దేశ, విదేశాల నుంచి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఆ వెంకన్నను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు.. కొందరు హుండీల ద్వారా కానుకల్ని సమర్పిస్తే.. మరికొందరు భక్తులు మాత్రం టీటీడీ ట్రస్టులకు తమకు తోచిన విరాళాలు అందిస్తుంటారు. కొందరు భక్తులైతే స్వామివారికి బంగారు, వెండి ఆభరణాలు కూడా తయారు చేయించి కానుకలుగా సమర్పిస్తుంటారు. ఇటీవల కాలంలో టీటీడీ ట్రస్టులకు విరాళాలు భారీగా వచ్చాయి.. తాజాగా తిరుమల శ్రీవారికి మరోసారి భారీ విరాళం అందజేశారు భక్తురాలు. విజయవాడకు చెందిన డాక్టర్ సాత్విక టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు విరాళం అందించారు. ఈ మేరకు రూ.10 లక్షలు విరాళానికి సంబంధించిన డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల్ని టీటీడీ అడిషనల్ ఈవో అభినందించారు.శ్రీవారి పంచ బేరాలలో ఒకటైన శ్రీ భోగ శ్రీనివాసమూర్తిని తిరుమల శ్రీవారి ఆలయంలో పల్లవరాణి సామవై ప్రతిష్ఠించిన దినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక సహస్రకలశాభిషేకాన్ని టీటీడీ వైభవంగా ఏకాంతంగా నిర్వహించింది. ఇందులో బాగంగా ఉదయం 6 నుంచి 8.30 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని గరుడాళ్వార్ సన్నిధిలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి, శ్రీ భోగ శ్రీనివాసమూర్తి, శ్రీ విష్వక్సేనులవారిని వేంచేపు చేశారు.శ్రీవారి మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో కౌతుకమూర్తి అయిన శ్రీ మనవాళపెరుమాళ్ ను, అయనకు అభిముఖంగా శ్రీ విష్వక్సేనులవారిని ఆశీసునులు చేశారు. తర్వాత శ్రీవారి మూలమూర్తిని శ్రీ భోగ శ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేశారు. అనగా శ్రీ భోగ శ్రీనివాసమూర్తికి నిర్వహించే అభిషేకాధి క్రతువులు మూలమూర్తికి నిర్వహించినట్లు అవుతుంది. అనంతరం వేద పండితులు వేద పారాయణం చేయగా, అర్చకస్వాములు ఏకాంతంగా ప్రత్యేక సహస్రకలశాభిషేకం వైభవంగా నిర్వహించారు. కాగా శ్రీవారి ఆలయంలోని ఆర్జిత సేవలన్నీ యథావిధిగా జరిగాయి.పల్లవ రాణి సామవాయి పెరుందేవి క్రీ.శ 614వ సంవత్సరంలో జ్యేష్ఠ మాసంలో 18 అంగుళాల పొడవుగల వెండి భోగ శ్రీనివాసమూర్తి విగ్రహాన్ని తిరుమల శ్రీవారి ఆలయానికి కానుకగా సమర్పించారు. పల్లవరాణి కానుకకు సంబంధించిన ఈ శాసనం ఆలయ మొదటి ప్రాకారంలోని విమాన వేంకటేశ్వరుని విగ్రహం కింది భాగంలో గోడపైన కనిపిస్తుంది. ఆగమం ప్రకారం శ్రీ భోగ శ్రీనివాసమూర్తిని కౌతుకమూర్తి అని, శ్రీ మనవాళపెరుమాళ్ అని కూడా పిలుస్తారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అదనపు సీహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ యువతకు తీపి కబురు.. టెన్త్ పాసై ఉంటే చాలు, పూర్తిగా ఉచితం

హైదరాబాద్: ఉన్నత విద్య అభ్యసించినా ప్రభుత్వ ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా మారుతున్న యువతకు తెలంగాణ ప్రభుత్వం చేయూతనిస్తోంది. ఆదిలాబాద్‌లోని ఆర్‌సెటి (గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) ద్వారా ఉచిత నైపుణ్య శిక్షణ అందిస్తోంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షణలో కుట్టు మిషన్, బ్యూటీషియన్, మొబైల్ రిపేరింగ్ వంటి కోర్సుల్లో నెల రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. ఉచిత భోజనం, యోగాతో పాటు, స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు కూడా అందిస్తూ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపుతున్నారు.నేటి సమాజంలో ఉన్నత చదువులు చదివిన ఎంతో మంది యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం తీవ్రంగా పోటీపడుతున్నారు. డిగ్రీలు, పీజీలు, వృత్తి విద్యా కోర్సులు పూర్తి చేసినా.. అందుబాటులో ఉన్న ఉద్యోగాల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో లక్షల్లో కొంతమంది మాత్రమే ప్రభుత్వ కొలువులు సాధించగలుగుతున్నారు. మిగిలిన అభ్యర్థులు నిరాశ, నిస్పృహలతో నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. ఈ పరిస్థితి అనేక సామాజిక, ఆర్థిక సమస్యలకు దారితీస్తోంది. ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే ఆశతో యువత తమ విలువైన సమయాన్ని, ఆర్థిక వనరులను కోచింగ్ సెంటర్లలో, పోటీ పరీక్షల సన్నద్ధతకు వెచ్చిస్తున్నారు. ఒకవైపు ఖర్చు, మరోవైపు ఉద్యోగ సాధనలో జాప్యం, విజయం దక్కకపోతే మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇది వారి వ్యక్తిగత జీవితాలపైనే కాకుండా, కుటుంబాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోంది.ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరక్క నిరుద్యోగులుగా మారుతున్న యువతకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో ఉచిత శిక్షణనిస్తూ వారికి ఉపాధి మార్గాలు చూపుతున్నాయి. తాజాగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులోని కుమురం భీం ప్రాంగణంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (ఆర్‌సెటి)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. యువతకు అందించే ఈ శిక్షణ కార్యక్రమాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షిస్తోంది.ఆర్‌సెటిలో నెల రోజుల పాటు ఉచితంగా వివిధ నైపుణ్య కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన యువతులు, మహిళలకు ప్రత్యేకంగా కుట్టు మిషన్, మగ్గం వర్క్, బ్యూటిషియన్ కోర్సులు, ఆభరణాలు, బ్యాగుల తయారీ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నారు. యువకులకు అయితే మొబైల్ ఫోన్ల రిపేరింగ్, ద్విచక్ర వాహనాల రిపేరింగ్, కంప్యూటర్ నైపుణ్యాలు, ఫొటోగ్రఫీ, ఎలక్ట్రానిక్ మోటార్ వైండింగ్ వంటి రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు. ప్రతి గ్రూపులో 30 మందికి శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.శిక్షణ పొందే అభ్యర్థులకు నెల రోజుల పాటు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. కేవలం నైపుణ్య శిక్షణ మాత్రమే కాకుండా.. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ఉదయం, సాయంత్రం వేళల్లో యోగా కూడా నేర్పిస్తున్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న తర్వాత, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా బ్యాంకుల ద్వారా సులభ వాయిదాలలో రుణాలు కూడా అందిస్తున్నారు. ఈ సమగ్ర సహాయం నిరుద్యోగ యువతను స్వయం సమృద్ధి దిశగా నడిపించడానికి ఎంతగానో తోడ్పడుతుంది.

# మందుబాబులకు కొత్త నిబంధనలు - ఇక మద్యం కొంటే, తప్పనిసరిగా..!



అమరావతి :ఏపీ ప్రభుత్వం మద్యం అమ్మకాల్లో కొత్త విధానం అమల్లోకి తెస్తోంది. నూతన మద్యం పాలసీతో బ్రాండెడ్ మద్యం తో పాటుగా రూ 99 కే క్వార్టర్ మద్యం అమందుబాటులోకి వచ్చింది. అదే విధంగా మద్యం అమ్మకాల విషయంలో ప్రభుత్వం నిఘా పెట్టింది. పని వేళల ఉల్లంఘనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తోంది. మందుబాబుల నుంచి మద్యం కొనుగోలు వేళ ఫీడ్ బ్యాక్ తప్పని సరి చేసారు. ఇక.. దుకాణాల వద్దే మద్యం కొనుగోలు చేసి అక్కడే సేవిస్తే చర్యలకు సిద్దం అవుతోంది. ఇందు కోసం ప్రత్యేకంగా తనిఖీలకు నిర్ణయించారు.

తాజా నిర్ణయంతో : రాష్ట్రంలో మద్యం అమ్మకాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్దం చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మద్యం షాపులు ఉదయం 10నుంచి రాత్రి 10 వరకు, బార్లు ఉదయం 11 నుంచి రాత్రి 11గంటల వరకు పనిచేయాలి. అయితే, పలు ప్రాంతాల్లో నిర్దే శించి సమయానికి భిన్నంగా అమ్మకాలు చేస్తున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయి. అందు లో భాగంగా ఉదయం 10గంటలకు ముందే షాపులు తెరిచి అమ్మకాలు ప్రారంభిస్తున్నారు. అలా గే రాత్రి 10తర్వాత కూడా మరో అరగంట అమ్మకాలు కొనసాగుతున్నాయి. బార్లు ఎప్పుడు వచ్చి నా బార్లా తెరిచి ఉంటున్నాయి. ఏ సమయంలో అయినా మద్యం దొరుకుతుందంటూ ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నాయి. దీంతో ఈ ఉల్లంఘనలపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది.

ఫొటోలు తీసి : ప్రభుత్వ సూచనలతో రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ సమీక్షలో జిల్లా స్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసారు. మద్యం షాపులు, బార్ల పనివేళల ఉల్లంఘనలు, షాపుల వద్ద తాగుడుపై అధికారులు నిఘా పెట్టారు. అందులో భాగంగా ప్రతిరోజూ షాపులు, బార్ల పనివేళలు ప్రారంభానికి ముందు, ముగిసే సమయంలో కానిస్టేబుళ్లను పంపి ఫొటోలు తీయించాలని ఆదేశించారు. జియో కోఆర్డి నేట్స్ రికార్డ్, సమయం రికార్డు అయ్యేలా ఫొటోలు తీసి కానిస్టేబుళ్లు స్టేషన్ల సీఐలకు పంపుతు న్నారు. వారు వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు. గతంలో మద్యం షాపుల వద్ద తాగేందుకు వీలుగా పర్మిట్‌రూమ్‌లు ఉండేవి. దీనిపై ఎక్సైజ్ అధికారులు సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో నూతన మద్యం పాలసీలో పర్మిట్‌రూమ్‌లకు అవకాశం ఇవ్వలేదు. అయినా అనధికా రికంగా షాపుల వద్ద తాగే విధానం కొనసాగుతోంది.

షాపు వద్దే తాగితే : ఒకవేళ పర్మిట్‌రూమ్‌లకు అవకాశం ఇచ్చి ఉంటే ఏడాదికి రూ.170 కోట్లకు పైగా ఆదాయం సమకూరేది. అయితే, ఇటీవల కాలంలో షాపుల వద్ద తాగుడుపై ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో చర్యలు చేపట్టారు. షాపుల వద్ద ఎవరూ తాగకూడదని, కొనుకున్న మద్యాన్ని ఇంటికి తీసుకెళ్లి తాగాలని స్పష్టంచేస్తున్నారు. బెల్టు షాపులు.. ఎమ్మార్పీ ఉల్లంఘనల పైన ప్రభుత్వానికి ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో.. మందుబాబుల నుంచి ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీల ద్వారా క్షేత్ర స్థాయి ఉల్లంఘన లను నియంత్రించాలని ప్రభుత్వ నిర్దేశించింది.

# మందగించిన నైరుతి, మళ్లీ భగభగ - ఈ జిల్లాల్లో మాత్రం.. తాజా హెచ్చరిక..!

అమరావతి :తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం నెలకొంది. ముందస్తుగానే వచ్చిన నైరుతి మందగిం చింది. నైరుతి రాకతో చల్లబడిన వాతావరణంలో మార్పు మొదలైంది. వరుసగా వర్షాలు కురిసిన జిల్లాల్లో తిరిగి వేడి పెరుగుతోంది. ఉక్కపోత కొనసాగుతోంది. రెండు రోజులుగా రుతుపవనాలు మందగించటంతో ఈ మార్పులు వచ్చినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న రెండు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని పలు జిల్లాలకు హెచ్చరిక చేసింది.నైరుతి రుతుపవనాల విస్తరణ తర్వాత రెండు, మూడు రోజులు కురిసిన వర్షాలు తగ్గుముఖం పట్టాయి. పడమర దిశ నుంచి పొడిగాలులు వీయడంతో ఒక్కసారిగా ఎండ, వేడి వాతావరణం పెరిగింది. పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. జంగమహేశ్వరపురంలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ ఉరుములు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని, ఎండతీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణుడొకరు తెలిపారు. కాగా, సోమవారం అల్లూరి, ఏలూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.అదే విధంగా విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆదివారం అలాగే విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు తెలంగాణలోనూ సోమ, మంగళవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుల తో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం గరిష్టంగా నల్గొండలో 39.5 డిగ్రీలు, కనిష్టంగా మహబూబ్‌నగర్‌లో 33.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. భిన్నమైన వాతావరణ పరిస్థితుల వేళ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వేడి, ఉక్కపోత పెరగటం తో మళ్లీ వేసవి ఇబ్బందులు కనిపిస్తున్నాయి.

# హర్యానాలో రహస్య లేఖ కలకలం.. అందులో నిజామాబాద్ వ్యక్తి చిరునామా.. రంగంలోకి కేంద్ర సంస్థలు!

న్యూఢిల్లీ : హర్యానాలోని శివాలయంలో దొరికిన ఓ రహస్య లేఖ కలకలం రేపింది. ఆ లేఖలో దేశవ్యాప్తంగా 100 మందిని కిడ్నాప్ చేసి పాకిస్థాన్, దుబాయ్‌కి అక్రమ రవాణా చేసినట్లు ఉంది. హిస్సార్‌లోని రెడ్ స్క్వేర్ మార్కెట్?లోని శివాలయం వద్ద ఆలయ పూజారి సురేశ్‌కు ఈ లెటర్ దొరికింది. ఆయన వెంటనే దీనిపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. పూజారి సురేశ్ శనివారం ఉదయం 6 గంటలకు ఆలయ ద్వారాలు తెరిచినప్పుడు గోధుమ రంగు కవరులో ఒక లేఖ కనిపించింది. ఆయన దానిని తెరిచి చూస్తే అందులో సంచలన విషయాలు ఉన్నాయి. ఆ లెటర్?పై తెలంగాణలోని నిజామాబాద్?కు చెందిన ఆలకుంట సంపత్ చిరునామా ఉంది. దీంతో పూజారి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

వివిధ నగరాల్లో 80- 100 మందిని కిడ్నాప్ చేసినట్లు వెల్లడి

సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. లేఖను స్వాధీనం చేసుకున్నారు. అందులోని విషయాలను పరిశీలించారు. హిస్సార్, అంబాలా, గురుగ్రామ్, సిర్సా, రేవారి, గంగానగర్, అజ్మీర్, నర్వానా సహా దేశంలోని వివిధ నగరాల నుంచి 80- 100 మందిని గుర్తుతెలియని వ్యక్తి కిడ్నాప్ చేసి దుబాయ్, పాకిస్థాన్‌కు విక్రయించినట్లు లేఖలో ఉంది. ఘటన తీవ్రతను గమనించిన పోలీసులు లేఖను సీనియర్ అధికారులకు అందించారు. వెంటనే ఉన్నతాధికారులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.

2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించామని వివరణ

లేఖ రాసిన వ్యక్తి తన పేరు వెల్లడించలేనని అందులో పేర్కొన్నాడు. తాము 2018 నుంచి ఈ అక్రమ రవాణా ప్రారంభించామని%ౌ% ఫతేహాబాద్?కు చెందిన ఒక కుటుంబం తమకు సహాయం చేసేదని అందులో వెల్లడించాడు. వారు లక్ష్యాలను ఎంచుకుని ప్రేమ లేదా డబ్బు లావాదేవీల ద్వారా ప్రజలను వలలో వేసుకునేవారన్నాడు. హిస్సార్?కు చెందిన సుమిత్ గార్గ్, అంబాలా వాసి దిగ్విజయ్, నర్వానాకు చెందిన నవీన్ రోహిలా, గురుగ్రామ్ వాసి అమర్?నాథ్, ఎల్లనాబాద్‌కు చెందిన వినోద్ కుమార్, అమిత్ బాగ్రి, రేవారీకి చెందిన అన్ను గులాటి, గంగానగర్?కు చెందిన రోహిణి, సన్నీ, అజ్మీర్?కు చెందిన అంకిత్ శర్మ, సిర్సాకు చెందిన అనూజ్, యాజ్‌పుర్‌కు చెందిన నరేశ్?ను వేరే దేశాలకు అక్రమ రవాణా చేసినట్లు లేఖలో పేర్కొన్నాడు.





ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని లేఖలో ప్రస్తావన

ఇందులో ఒకరు పాకిస్థాన్ నుంచి పారిపోయారని కూడా లేఖలో వివరించాడు. పారిపోయిన యువకుడిని పట్టుకుని చంపమని లేదా అతని కుటుంబం నుంచి ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయమని ఈ ముఠా నాయకురాలు బెదిరిస్తోందని.. అందుకే భయపడి ఈ లేఖ రాస్తున్నానని అందులో పేర్కొన్నాడు. ఈ లేఖలో హిస్సార్?కు చెందిన సుమిత్ గార్గ్ గురించి ప్రస్తావించడం వల్ల పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇదే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హిస్సార్ లో సుమిత్ అనే పేరు ఉన్న నాలుగైదు మంది కనిపించకుండాపోయినట్లు తేలింది. వారిలో ఎవరు అక్రమ రవాణాకు గురయ్యారో తెలుసుకునే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో వారి కుటుంబాలను సంప్రదించారు. అలాగే అక్రమ రవాణాకు సాయం చేసిన ఫతేహాబాద్‌కు చెందిన కుటుంబం కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.

కేంద్ర సంస్థలను సంప్రదించిన హరియాణా పోలీసులు

పాకిస్థాన్, దుబాయ్ వంటి ప్రదేశాలకు భారతీయుల అక్రమ రవాణా జరుగుతుందని ప్రస్తావించడం వల్ల దర్యాప్తు సంస్థలు ఈ లేఖను తీవ్రంగా పరిగణిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో దర్యాప్తు చేపట్టడానికి హరియాణా పోలీసులు కేంద్ర సంస్థలను సంప్రదించారు. అదే సమయంలో లేఖలో పేర్కొన్న వ్యక్తుల అదృశ్యాన్ని ధ్రువీకరించడానికి వారి కుటుంబాలను సంప్రదిస్తున్నారు. మానవ అక్రమ రవాణా గురించి లెటర్ వైరల్ కావడం వల్ల హిస్సార్, దాని పరిసర ప్రాంత ప్రజల్లో భయాందోళన నెలకొంది. స్థానికులు తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ప్రజలు ప్రశాంతంగా ఉండి, ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరిగితే తమకు ఫిర్యాదు చేయాలని పోలీసులు కోరారు. లేఖ కవర్‌పై పేరు ఉన్న వ్యక్తిని కనుగొనడానికి ఫోరెన్సిక్ విశ్లేషణ జరుగుతోందని హిస్సార్ పోలీసు సూపరింటెండెంట్ శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. తాము ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. అతి త్వరలో నిజం అందరికీ తెలుస్తుందన్నారు. పుకార్లను పట్టించుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అదిగో వెంచర్.. ఇక్కడే మీ ఫ్లాట్.. లచ్చలు లచ్చలు పోశారు.. ఆ తర్వాత సీన్ ఇది..

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది. వెంచర్లు, ఫ్లాట్‌లు, రిసార్ట్స్, మెట్రో స్టేషన్‌లో రెంటల్స్ స్టాల్స్ అంటూ జయత్రి ఇన్‌ఫ్రా వల విసిరేసింది. అది నమ్మి రిటైర్‌మెంట్ డబ్బులు, ఏళ్ల తరబడి కూడబెట్టిన సొమ్మును.. కాకర్ల శ్రీనివాస్ అండ్ టీమ్ చేతిలో పోశారు జనం. ఫ్లాట్ రేటులో 30 నుంచి 70 శాతం ముందే కట్టించుకున్నారు. సీన్ కట్ చేస్తే.. రియల్ చీటర్ అసలు రంగులు బయటపడ్డాయి. డబ్బు కట్టిన తర్వాత కాకర్ల అండ్ టీమ్ కనిపించకుండా పోవడంతో, మోసపోయామని బాధితులు గ్రహించారు. తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేస్తున్నారు. దాదాపు రూ.350 కోట్ల రూపాయలను కాకార్ల శ్రీనివాస్ వసూలు చేశాడని బాధితులు పేర్కొంటున్నారు. ఒక్కొక్కళ్లకు రూ. 20 లక్షల నుంచి కోటి 80 లక్షల దాకా టోపీ పెట్టాడు.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న %ఖూనదీ% పోలీసులు కాకర్లను అరెస్ట్ చేశారు. ఆ తర్వాత విడుదలైన కాకర్ల మళ్లీ గాయబ్ అయ్యాడు. కాళ్లరిగిపోయేలా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగినా, పోలీసులు పట్టించుకోవట్లేదని బాధితులు వాపోతున్నారు. హైకోర్టు ఆదేశించినా కూకట్‌పల్లి పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు బాధితులు.

2020లో అనాథాశ్రమం పేరుతో మోసం

ఈ వంచన వెంచర్స్ కథా చిత్రమ్‌లో జయత్రి ఇన్‌ఫ్రా ఎండీ కాకర్ల శ్రీనివాస్ మెయిన్ యాక్టర్ అని, హరిప్రసాద్ , బొల్లా శ్రీనివాసరావు, మునీశ్వర్, దొరబాబు లాంటి డైరెక్టర్లు ఛోటా యాక్టర్లంటున్నారు బాధితులు. ఇదే కాకర్ల శ్రీనివాస్ అండ్ టీమ్ గతంలో కూడా మోసాలు చేసిందంటున్నారు బాధితులు. 2020లో మియాపూర్‌లో అనాథ శరణాలయం పేరుతో కోటి రూపాయలు నొక్కేసి, అప్పటినుంచి తప్పించుకుని తిరుగుతున్నాడంటున్నారు అతగాడి బాధితులు. 2023 నుంచి జయత్రి ఇన్‌ఫ్రా వలలో చిక్కుకుని కోట్ల రూపాయలు పోగొట్టుకుని తాము కూడా అతగాడి కోసం గాలిస్తున్నామని వాపోతున్నారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వాళ్లు కోరుతున్నారు. ఇంటి కల చెదిరిపోయి, దాచుకున్న డబ్బు కోల్పోయిన బాధితులు, న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు.



# భారత్ పై పాక్ ప్రయోగించిన చైనా క్షిపణి శిథిలాలపై 7 దేశాల ఆసక్తి ? రీజన్ ఇదే..!

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలోనే పాకిస్తాన్ చైనా నుంచి తెచ్చుకున్న పీఎల్-15ఈ క్షిపణిని పాకిస్తాన్ జే-10జ లేదా జేఫ్-17 జెట్ ద్వారా భారత్ పైకి ప్రయోగించింది. అయితే భారత్ దీన్ని విజయవంతంగా కూల్చేసింది. ఈ క్షిపణి శిథిలాలు పంజాబ్‌లోని హోషియార్‌పూర్ జిల్లాలోని కమాహి దేవి గ్రామం సమీపంలో దొరికాయి. ఆ తర్వాత కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.భారత్ పైకి పాకిస్తాన్ ప్రయోగించిన చైనా క్షిపణి పీఎల్ 15ఈని కూల్చేసిన తర్వాత వాటి శిథిలాలను పరిశీలించిన నిపుణులకు షాకింగ్ వాస్తవాలు తెలిశాయి. పాకిస్తాన్ కు చైనా అందిస్తున్న సాయం ఏ స్థాయిలో ఉందో అందరికీ అర్ధమైంది. అదే సమయంలో పీఎల్ 1ఈ క్షిపణిలోని ముఖ్యమైన భాగాలు, దాని ప్రొపల్షన్, డేటా-లింక్, ఇనర్షియల్ యూనిట్ , అడ్వాన్స్‌డ్ యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే సీకర్ సహా ఏవీ చెక్కుచెదరలేదని నిపుణులు తేల్చారు. దీంతో వాటిని డీకోడ్ చేసే పనిలో ఉన్నారు.చైనా క్షిపణి పీఎల్ 15ఈని భారత్ విజయవంతంగా కూల్చేసినా అందులో అమర్చిన వ్యవస్థలు మాత్రం చెక్కుచెదరలేదు. దీంతో వీటిని అధ్యయనం చేసేందుకు భారత్ కు మంచి అవకాశం లభించింది. అదే సమయంలో భారత్ తో పాటు మరో ఏడు దేశాలు కూడా ఈ వివరాల్ని తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. వీటిలో ఐదు కళ్ల కూటమిగా ఉన్న అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ తో పాటు జపాన్, దక్షిణ కొరియా కూడా ఉన్నాయి. వీటిని యాక్సెస్ చేసేందుకు తమ నిపుణులకు అవకాశం ఇవ్వాలని ఆయా దేశాలు భారత్ ను కోరుతున్నట్లు తెలుస్తోంది.చైనా పీఎల్ 15ఈ క్షిపణిలో వాడిన డ్యూయల్-పల్స్ మోటార్ ,ఘాజుూూ టెక్నాలజీని అధ్యయనం చేయడానికి ఏడు దేశాలు యాక్సెస్ కోరుతుండంతో ఈ శిథిలాల అన్వేషణ వ్యవహారం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేపుతోంది. ఇది చైనా అభివృద్ధి చెందుతున్న సైనిక సాంకేతికత గురించి ప్రపంచ దేశాల ఆందోళనకు ప్రతిబింబంగా కనిపిస్తోందని నిపుణులు చెప్తున్నారు. అయితే ప్రస్తుతం భారత రక్షణ శాస్త్రవేత్తలు దీన్ని అధ్యయనం చేస్తున్నారు. ఇందులో లభించే ఫలితాలు మన రక్షణ వ్యవస్థను బలోపేతం చేసుకోవడా నికి పనికొస్తాయని భావిస్తున్నారు. అలాగే ఏడు దేశాలు కూడా ఇలాగే ఆలోచిస్తున్నాయి. మరోవైపు ఈ క్షిపణి శిథిలాలు భారత్ కు దొరకడంపై చైనా రక్షణ శాఖలో ఆందోళన వ్యక్తమవుతోంది.



# A Soldier's Plea for Real-Time Patriotism, Not Posthumous Applause

Jai Hind! Today, I write to you not as a critic, nor as a cynic — not even as a disappointed fan — but as someone who has lived to be a so-called hero in real life and in real life as well. One in olive green, where orders are followed without question and sacrifice is routine. The other is under studio lights, where scripts replace strategy and stories stir the soul. My journey, from battlefields to film sets, has shaped me into a storyteller, a voice that speaks today not just from experience, but also for a purpose & cause — as an international TEDx speaker.I am Major (Dr) Mohommed Ali Shah (Veteran). I have commanded troops as a Major in the Indian Army, and I have performed on screen in National award-winning films like 'Haider', 'Bajrangi Bhaijaan', 'The Tashkent Files', 'Agent Vinod', 'Yaara', 'Avrodh' aagdesh, Vodka Diaries, Majaz — Ae Ghame dil kya karun and many more. My heart has always stood at this strange, beautiful intersection — between the real and the reel, between uniformed action and cinematic expression. It is from that very space that I write to you today — with both understanding and anguish.Operation Sindoor was not just a military triumph — it was a moment steeped in symbolism. Even the name was chosen with cinematic flair and reverence. Sindoor — evoking images of sacrifice, soil, blood, and valour. It could easily be the title of a powerful film. And yet, what followed has been disheartening silence from those who have long worn the uniform on-screen and draped the tricolour in their reels.The film fraternity, the cricketing heroes, the influencers — those whose voices echo far and wide — have not spoken a word as yet and it is very disheartening, to say the least.We've seen the outpouring of support when a film trailer is launched, or when a cricketer scores a century. We've seen hashtags trend for birthdays and box office milestones. So why does a real victory — Operation Sindoor — go unnoticed by you so-called stars & celebrities?And yes — there have been a couple of murmurs. A stray comment here, a passing tweet there. A few individuals, almost cautiously, have begun to say something — but where is the thunderous, united voice? Where is that collective heartbeat of the industry that roars when a film releases or when an award is won? What we're hearing right now feels like whispers in a storm — barely audible, quickly forgotten. We're not asking for slogans.We're not asking for parades. Just presence. Just one powerful, unmissable voice that tells every soldier returning home: You are seen. You are celebrated. You are our country's real heroes.And here's what hurts a little more: Right now, when the wounds are fresh when our jawans are still returning from the line of fire, there is silence. But give it a few months, and someone somewhere in the industry will write a gripping script. A stellar cast will be signed. The promotional drums will beat, and the box office will roar. It'll be called Sindoor: The Untold Story or something equally poetic. And suddenly, everyone will remember.But that's not fair, is it? To ignore the sentiment now, and cash in on it later. Patriotism isn't a plot device — it's a pulse. And it deserves presence in real-time, not just posthumous applause. I say this not with bitterness, but with a quiet ache. Because I know how closely our worlds are tied. The soldier and the storyteller. The player and the patriot. The screen and the sky. Not long ago, I wrote an open letter addressed to terrorists — challenging them with nothing but words, courage, and conviction. That letter went viral. Why? Because I spoke of Hindu-Muslim unity. Because I spoke not from a political platform, but from the heart of a soldier who loves his country — whole and undivided. I'm trying, in my small way, to bring sanity where there is noise, and hope where there is fear.But I am just a Major — not a General. I am a passionate artist — not a celebrated star. My voice is small, and yet I try to make it count. I do not have millions hanging on to my every word — but you do. And that's exactly why your silence resounds so deeply. I have had the honour of safeguarding our National frontiers in the difficult terrains of J&K & the North East part of India.I along with my brave colleagues have risked our lives on several occasions so that you all are safe & peaceful. We have lived at the border in bunkers barely a few meters away from the Pakistani post, where grenades were thrown at us with a frequency one never forgets. In those bunkers, we didn't sleep — we waited. For the next grenade. For the next breath. For dawn. We learnt to embrace uncertainty, to celebrate survival, and to carry on without applause and yes we did give a befitting reply to the enemy.I have witnessed life and death not through the lens of a camera, but through the fog of war. I have invaded terrorist hideouts not only on screen — but in actual counter-insurgency operations. That is not fiction. That is my memory.And yet, I've also stood on a film set, correcting an actor's insignia out of reflex — not because I was acting, but because I had worn the original with pride and responsibility. That's how blurred the lines are for someone like me. And that's why I feel this silence so deeply.To our respected cons like Amitabh Bachchan, Shah Rukh Khan, Akshay Kumar, M.S. Dhoni, Virat Kohli, Ranveer Singh, and Deepika Padukone — you have inspired millions with your talent, skill and charm. You've united this country in stadiums and cinemas alike. Your voice, even in a whisper, has the power to move a nation. If Pakistani actors could find the courage to post messages praising their army, despite the consequences they may face, then what is stopping us — citizens of a free and proud nation — from standing by our own?So all I ask from you with an open heart: will you speak up when real-life heroes return from real — life missions after putting their lives in danger for you? This is not a boycott call. This is not outrage. This is an invitation — to remember that your influence reaches hearts the way even battle cries sometimes cannot. A post. A word. A gesture of respect — can go a long way in reminding the soldier that his courage is not invisible, not unacknowledged. You do not have to raise slogans. You just have to raise awareness.

# Bengaluru deluges spark urgent call for urban resilience

The unprecedented downpour overwhelmed the city's outdated stormwater infrastructure. The chaos exposed not only the city's fragile urban planning but also the wider ecological risks of climate change, as rising global temperatures amplify extreme weather eventsA record rainfall of 130 mm in 12 hours from the 18th May evening till the dawn of 19th May led to the flooding of houses, overflowing of city lakes, streets and underpasses being reduced to waterways, flyovers remaining closed for traffic for several hours, and halting public bus services in many parts of the city etc. Essential travels in the city remained disrupted for a large part of 19th May. Branches of trees have fallen and in some cases, the whole tree has been uprooted. Power outage in the city made matters worse and BESCOM received 33,000 calls in this period for restoration of power.More than 20 lakes in Bengaluru have overflown adding further misery to the citizens. It was the second-highest rainfall in a single day in a decade and BBMP found that things had gone out of hand. Agencies do their best to mitigate the misery of the people. The worst part of the story was that the two persons were electrocuted while trying to connect power to run the motors to drain out water from the houses and another human death also took place in the floods. State disaster response force deployed boats to evacuate people from flooded locations.While Bengaluru's stormwater drains have a capacity of 70 mm of rain in 24 hours, the rain gauges located at Kengeri, Vaderhalli, Chikkabanavara, Chowdeshwarinagar and Kempegowda wards registered 132 mm, 131 mm, 127 mm, 104 mm, and 103 mm of rains in 12 hours' period respectively. Other areas like Kormangala, Baswangudi, Marthahalli, and HAL Airport also recorded more than 90 mm of rain. When the rains exceed the capacity of stormwater drains, flooding the streets and houses is inevitable. Flooding was not limited to low-lying areas alone but the areas at higher altitudinal locations like Koramangala, BTM, Jayanagar etc were also flooded.India's vaunted tech capital was paralysed as Manyata Tech Park, White Field and Electronic City tech companies also faced the brunt. Manyata Tech Park has been flooding in routine rains too. It was flooded eight months ago, flooded last week and experienced very heavy flooding following the 19th May rains. Bengaluru tech giants and real estate groups must rethink their urban design especially in and around Manyata.It is located squarely in Hebbal Nagwara Valley, just below Nagwara and Rachenhalli lakes and the overflow of these lakes flows through the tech park to reach downstream lakes like Kalkere. The drains through Manyata Teck Park carry treated and untreated water, which gets mixed during flooding. Mixing of toilet water with rainwater is not only confined to the tech park area but is also a characteristic of all flooded lands in urban areas.Urban centres including Bengaluru are increasingly paved over with concrete and built surfaces, and rainfall no longer seeps/ percolates into the soil and rushes in overloaded drains. Increasing the size and quantity of flow in the drains through Manyata will not be a proper and valid solution, as the downstream areas will face heavier flooding. 300 acres Manyata campus must be provided with a natural solution to capture rainwater during heavy floods. Water must be allowed to infiltrate the ground by minimising the pavements and concrete.Bioswales comprising vegetation, mulch, biorentation soil, gravel and perforated pipes can treat the water and can also cut the velocity of the flow of water thereby increasing the seepage of




water in the soil and improving underground recharge. The commercial buildings should have green roofs and walls, which can reduce the runoff on the ground and support underground recharge. Manyata campus has the potential to handle large volumes of flood water efficiently, if the suggestions are kept in mind.The main reason for the heavy downpour is the convergence of two low-pressure systems. It also brought thunderstorms on 18th and 19th May. As the concentration of carbon dioxide in the atmosphere is reaching a dangerous level of nearly 425 ppm, from 350 ppm in the pre-industrial period, the planet is continuously warming.The record of the warmest year 2023 was shattered in 2024, and 2025 is on course to shatter even this record. Despite Scientists cautioning against fossil fuel burning, world leaders have not shown any respect for Science and increasing the dependency on the consumption of fossil fuel as energy to boost growth.This results in continuous warming of the planet. Sea surface temperature is rising and a lot of moisture is pumped into the atmosphere through an increased rate of evaporation. The accumulation of relatively more moisture in the cloud formation is inevitable and whenever temperature, pressure and wind conditions are favourable, heavy downpour occurs.Further, when there are two low-pressure systems conversing, the downpour is even more intense. The permanent solution is to cut the consumption of fossil fuels and transition away towards renewable sources of energy. Renewable energy in undeveloped and developing countries is dependent upon the finance and technology from the US, other Western countries and China. UNCCC's annual climate conference at Baku, Azerbaijan has failed to address the issue and has brought a crack between the global north and global south. US President Trump has repeatedly abandoned the Paris Climate Accord, and other developed nations are also not prepared to finance and transfer technology to the global south. As a result, the world is not hopeful of containing the warming of the planet within 1.5 degrees Celsius.We are left to face the warming world and its consequences like heavy downpours causing flooding, long dry spells followed by drought etc. disrupting our lives and livelihood.In a situation when countries have to deal with increasing floods and droughts, the civic infrastructures would need modifications. The stormwater drains, which are designed to fully carry the flood water from incessant rainfall of 50 to 70 mm in 24 hours, will have to be remodelled for rains up to 200 mm in 24 hours. The natural drainage pattern and setting of the area should not be altered as far as possible.Urban centres, where there is hardly any ground without concrete and pavements, must reorient themselves and form layouts where more areas are open for growing vegetation and infiltration of water in the soil. Underground structures/ basements especially in low-lying areas can be very dangerous for living and commercial activities. The entry and exit in such cases are often narrow and can pose a danger during emergency evacuation. Flood water can gush in and can cause human casualties.At the most, basements should be earmarked for water storage and for the storage of serviceable and unserviceable articles. We should not forget the drowning of students in an IIT coaching centre, in Delhi during one such flooding last year. The wetlands in urban areas, stormwater drains and lakes must be kept free from encroachments. The green space in urban areas is quite important for countering the heat generated by concrete structures.The choice of species for planting urban landscapes should be smart and shallow-rooted trees like Gulmohr, Peltoforum, rain trees etc. should not be grown. In the stormy weather and with incessant rainfalls, trees/ branches fall off leading to power outages and disruption of traffic. We should also not cover all around the base of the trees with concrete. Such trees do not get adequate seepage water from rainfalls are weak and malformed and are prone to getting uprooted in heavy winds.

# Voices from the sidelines in the mainstream


Booker prize for ‘Heart Lamp’ is a defining moment for India’s vernacular literature which has been on sidelines for longIn a watershed moment for Indian regional literature, ‘Heart Lamp,’ a short story collection by Banu Mushtaq, translated into English by Deepa Bhasthi, has won the 2025 International Booker Prize. This is the first time a Kannada literary work has received this prestigious honour, making it not only a personal triumph for the author and translator but also a landmark moment for Indian vernacular literature on the global stage. ‘Heart Lamp’ is a piercing and poetic collection that centres on the lives of women navigating the grip of patriarchy. The stories are deeply rooted in the spirit of the Bandaya Sahitya movement — a literary rebellion that began in the 1970s in Karnataka. The Bandaya movement, meaning “rebellion literature,” was born out of a fierce resistance to caste oppression, social injustice, and gender discrimination. It gave rise to a generation of writers and activists who used literature as a tool to confront the brutalities of the everyday, particularly those experienced by Dalits, women, and the working class.Mushtaq’s stories continue that legacy with boldness and empathy. They do not seek to flatter or pacify; they seek to reveal. The women in her stories are not merely victims — they are witnesses, rebels, and survivors. Through Bhasthi’s nuanced and faithful translation, these voices have transcended linguistic boundaries and reached a global audience without losing the cultural texture that gives them life.The International Booker Prize, one of the most esteemed literary awards in the world, is awarded annually for the best work of translated fiction published in the UK or Ireland. With a prize of £50,000, split equally between the author and the translator, it recognises not just storytelling, but also the essential art of translation — the bridge that carries one culture into the soul of another. Heart Lamp’s win is a recognition of the power of collaboration and the importance of making regional voices legible and resonant to the world.Historically, the global literary stage has mostly spotlighted Indian writers who write in English. While these voices have undeniably contributed to India’s literary identity abroad, they have also, unintentionally, overshadowed the abundance of storytelling happening in Indian vernacular languages. With scores of scheduled languages and hundreds of dialects, India possesses an incredibly rich literary heritage. Yet, much of it remains under-translated, under-promoted, and under-read. This disparity has created a kind of cultural silence around the lives, struggles, and imaginations of millions who speak and think in languages other than English.The recognition of Heart Lamp signals a necessary shift. It invites international publishers, literary institutions, and readers to turn their gaze toward the immense, untapped potential of regional Indian literature. More importantly, it affirms the belief that stories rooted in local realities — whether of gender inequality in rural Karnataka or caste dynamics in a small town — have universal resonance when told with honesty and craft.

# The all-party voice against terrorism

Across party lines, ideologies, and regional divides, the all-party delegation stood not as politicians but as patriots, sending a clear and powerful message to the world: when it comes to confronting terror, India speaks in one voiceIn the cacophony of India’s bustling democracy — where debates are heated, elections are passionately fought, and ideological lines run deep — it’s easy to believe that political discord defines our national character. Yet, beneath this noisy surface lies a quieter, more powerful truth: when the sovereignty and safety of the nation are threatened, Indians — across party lines — stand as one. The recent formation and international engagement of an all-party parliamentary delegation, following the horrific Pahalgam terrorist ambush and the resolute military response in Operation Sindhoor, stands as a poignant and necessary reminder that in the battle against terrorism, unity is not an option — it is a national imperative.The terrorist strike in Pahalgam was not just another act of senseless violence; it was an attack on the soul of India. When extremists target not only human lives but also the spirit of democracy, the very idea of India comes under siege. The appropriate response to such horror cannot be drawn along partisan lines; it must emerge from a shared national conscience. Operation Sindhoor, a swift and courageous military action against cross-border terrorist elements, demonstrated the Government’s readiness to act decisively. But it was what came afterward — the dispatch of an all-party delegation to take India’s voice to the global stage — that truly reflected a maturing democratic ethos.This delegation, led by BJP MP Baijayant Jay Panda and comprising representatives from the Congress, DMK, TMC, and other parties, travelled to Bahrain and the United States. They met high-ranking officials, including Bahrain’s Deputy Prime Minister Shaikh Khalid bin Abdulla Al Khalifa, to present a united case against international terror networks. In their diplomatic engagements, the delegation did more than just speak; they represented a rare and powerful display of India’s multiparty consensus.The symbolism was profound. When the world sees India’s political rivals — who often spar vociferously in Parliament — standing side by side to address a global issue, it takes notice. This wasn’t a Government delegation in the narrow sense — it was an Indian delegation. The message was clear: terrorism is not a political issue to be leveraged for electoral gain, but a shared threat that requires collective resolve.That message was underscored by Congress MP Dr. Shashi Tharoor in Washington, D.C., where he made a pointed and statesmanlike observation. He clarified that the delegation did not represent just the ruling Government but the Indian people as a whole. He openly acknowledged that while Operation Sindhoor was not flawless, its necessity and purpose transcended political fault lines. His words captured the essence of true bipartisanship — not the denial of differences, but the prioritisation of national interest above all else.This maturity in tone and intent marked a significant shift in our national dialogue. For too long, issues of national security have been fodder for political mudslinging. But terrorism is not saffron, green, or red — it is a dark and indiscriminate force. And to fight it effectively, we need all the democratic colors of India aligned.The significance of this delegation goes beyond symbolism. The world today is interconnected, and terrorism is a transnational beast. Its networks operate across continents, its financing moves through shadowy channels, and its propaganda infects minds across cyberspace. No single party, no matter how strong, can confront this alone. Nor can a single Government shoulder this burden in isolation. India’s voice is strongest on the global stage when it emerges from a united Parliament, not just a ruling coalition.BJP MP Daggubati Purandeswari’s comments before the delegation’s visit to Europe reflected this sentiment. She reiterated India’s zero-tolerance stance toward terrorism, not in the tone of a partisan leader seeking credit, but as a national representative. Her words were devoid of political jabs and rooted in conviction. That’s the kind of leadership India needs — firm, clear, and unifying.India’s strength as a democracy is built on its diversity: linguistic, cultural, religious, and political. That we continue to function — despite these complexities — is a tribute to our institutional resilience. But moments of national crisis demand more than functionality; they demand cohesion. From the trauma of the 26/11 attacks to Pulwama and now Pahalgam, we’ve seen glimpses of this unity. We now need to make it a habit, not just a reflex. Critics often dismiss all-party delegations as symbolic or ineffectual. True, they may not pass binding resolutions or sign treaties. But in international diplomacy, symbols matter. They shape perception, and perception shapes outcomes. When the world sees India united — not fractured — it strengthens our moral argument, elevates our credibility, and earns the respect of allies and adversaries alike.This unity also counters dangerous narratives. By bringing together MPs of different faiths, regions, and ideologies — be it a Muslim Congress leader, a Sikh BJP representative, or a southern regional party figure — the delegation visibly refuted the claim that India’s fight against terrorism is politically or communally driven. It underscored a critical truth: India’s fight is not against any religion or community, but against those who threaten democracy and peace through violence.However, the bipartisan spirit must not remain confined to overseas missions or emerge only during tragedy. It needs to be woven into the fabric of our domestic political culture. Imagine a standing National Security Council that includes leaders from both the Government and opposition. Picture regular all-party briefings on counterterrorism, cybersecurity, and intelligence reforms. These aren’t utopian dreams — they’re pragmatic steps toward institutionalising cooperation in matters of national interest.Bipartisanship, importantly, does not mean the end of criticism. On the contrary, constructive critique strengthens democracy. But the ability to differentiate between electoral contests and existential threats is what defines a mature nation. When terrorism strikes, there is no ruling party or opposition — there is only India. And in those moments, the tricolour must fly higher than any party banner.India is fortunate to possess a formidable defence establishment, skilled intelligence agencies, and a diplomatic corps that punches above its weight. But these pillars of national strength can only reach their full potential when supported by a united political will. The all-party delegation, in its spirit and substance, offers a hopeful glimpse of what that political will can look like when freed from petty rivalry. As the delegation concludes its travels, it would be a mistake to file away this moment as a brief detour from routine politics. The unity it represents must endure. Because terrorism is not a passing storm — it is a persistent threat. And our response must be equally enduring. Let it be a call to action. A reminder that when the stakes are high, our divisions can — and must-give way to a deeper allegiance: not to party, not to ideology, but to the Republic. If we can stand together abroad, we can surely listen better at home. And if we can do that, we will not only defend the idea of India — we will elevate it.









# గెలిచిన సంతోషం లేకపాయె..



శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్ రెండో క్వాలిఫయర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 203 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడడంతో పంజాబ్ కింగ్స్ ముంబై జట్టును చిత్తు చేసింది. పంజాబ్ 19 ఓవర్లలోనే లక్ష్యాన్ని సాధించింది. 2014 తర్వాత ఆ జట్టు తొలిసారి ఫైనల్‌కు చేరుకుంది. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా కూడా చరిత్ర సృష్టించాడు. క్వాలిఫయర్-2లో 87 పరుగులు చేసి మ్యాచ్ విన్నంగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో శ్రేయస్ 41 బంతుల్లో 8 సిక్సర్లు, 5 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఐపీఎల్ చరిత్రలో తన కెప్టెన్సీలో 3 జట్లను ఫైనల్స్‌కు నడిపించిన తొలి కెప్టెన్‌గా నిలిచాడు.

**శ్రేయస్ అయ్యర్‌కు రూ.24 లక్షల జరిమానా**

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ రెండూ స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించాయి. ఈ క్రమంలో ఇరు జట్ల కెప్టెన్లు, ఆటగాళ్లకు జరిమానా విధించబడింది. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించినందుకు రూ.24 లక్షల జరిమానా విధించబడింది. ఈ నియమాన్ని పంజాబ్ కింగ్స్ జట్టు ఉల్లంఘించడం ఇది రెండోసారి. ఈ క్రమంలో బీసీసీఐ ఓ ప్రకటన విడుదల చేసింది."అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఐపీఎల్ 2025 రెండవ క్వాలిఫయర్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించినందుకు జరిమానా విధించబడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం స్లో ఓవర్ రేట్ నేరాలకు సంబంధించి అతని జట్టు ఈ సీజన్‌లో ఇది రెండవ నేరం కావడంతో శ్రేయస్ అయ్యర్‌కు రూ. 24 లక్షల జరిమానా విధించబడింది. ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా మిగిలిన ప్లేయింగ్ ఎలెవన్ సభ్యులకు వ్యక్తిగతంగా రూ. 6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం, ఏది తక్కువైతే అది జరిమానా విధించబడింది" అని బీసీసీఐ ఓ ప్రకటనలో పేర్కొంది

**హార్దిక్ పాండ్యాకు కూడా జరిమానా**

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా కూడా స్లో ఓవర్ రేట్ కొనసాగించిన తర్వాత అతనికి కూడా జరిమానా విధించబడిందని బీసీసీఐ ప్రకటనలో పేర్కొంది. స్లో ఓవర్ రేట్ కారణంగా ముంబై ఇండియన్స్ జట్టుకు మూడోసారి శిక్ష విధించబడింది. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యాకు రూ.30 లక్షల జరిమానా విధించగా..మిగిలిన జట్టు సభ్యులు 12 లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 50 శాతం ఏది తక్కువైతే అది చెల్లించాల్సి ఉంటుంది. వర్షం కారణం గా ఈ మ్యాచ్ దాదాపు 2 గంటల ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ ఓవర్లు తగ్గించబడలేదు. పంజాబ్ కింగ్స్ ఫైనల్లో ఆర్సీబీని ఎదుర్కోనుంది. ఈ టైటిల్ పోరు జూన్ 3న అహ్మదాబాద్లోని నరేంద్ర మోడీ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ రెండు జట్లు ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఐపీఎల్ టైటిల్ గెలవలేదు.

# ముంబై కెప్టెన్సీ నుంచి హార్దిక్ పాండ్యా ఔట్?

ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ పోరాటం ముగిసింది. అద్వితీయమైన ప్రదర్శనతో క్వాలిఫయర్-2కు దూసుకొచ్చిన ఆ జట్టుకు పంజాబ్ కింగ్స్ ఊహించని షాకిచ్చింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన క్వాలిఫయర్-2లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 5 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. శ్రేయస్ అయ్యర్(41 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లతో 87 నాటౌట్)విధ్వంసకర బ్యాటింగ్‌తో పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ఓటమితో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తీవ్ర ఆవేదనకు గురయ్యాడు. ఓటమి తర్వాత పాండ్యా ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు.ఈ ఓటమితో ముంబై జట్టు మొత్తం తీవ్ర నిరాశకు గురైంది. ముంబై జట్టు యాజమాన్యంతో పాటు సపోర్ట్ స్టాఫ్, ఆటగాళ్లంతా నిరాశలో కూరుకుపోయారు. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీకి రాజీనామా చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ముంబై కెప్టెన్సీ నుంచి హార్దిక్ పాండ్యా రాజీనామా చేశారనే వార్తలు వినిపిస్తున్నా, ఇప్పటివరకు అధికారికంగా అలాంటి ప్రకటన ఏమీ రాలేదు. ఈ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీకి రాజీనామా చేయడానికి రెడీ అయినట్లు సమాచారం. కానీ ఇది ఒక వార్త మాత్రమే, అధికారిక ప్రకటన కాదు. ఈ వార్తలు వస్తున్న క్రమంలో తదుపరి ముంబై కెప్టెన్ ఎవరు అని నెటిజన్లు ప్రశ్నలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ భవితవ్యంపై చర్చలు మొదలయ్యాయి.వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 203 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 44), తిలక్ వర్మ(29 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 44)లతో పాటు నమన్ ధీర్(18 బంతుల్లో 7 ఫోర్లతో 37) రాణించారు. పంజాబ్ బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ రెండు వికెట్లు తీయగా.. కైల్ జెమీసన్, మార్కస్ స్టోయినీస్, విజయ్‌కుమార్ వైశాఖ్, యుజ్వేంద్ర చాహల్ తలో వికెట్ తీశారు

# 'కూలీ' తెలుగు రైట్స్‌తో నాగ్ బిగ్ రిస్క్.. గ్రాస్ ఎంత రావాలి?




రజనీకాంత్ నటిస్తున్న 'కూలీ' సినిమా టాలీవుడ్‌లో భారీ హైప్‌ను సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, శృతి హాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, రెబా మోనికా జాన్ వంటి స్టార్ కాస్ట్‌తో ఈ సినిమా రూపొందుతోంది.అమీర్ ఖాన్ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నాడనే వార్త ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అనిరుధ్ రవిచందర్ సంగీతం, గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రఫీతో ఈ సినిమా టెక్నికల్‌గా బలంగా ఉంది. 'కూలీ' సినిమా గోల్డ్ స్మగ్లింగ్ నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోంది. ఈ సినిమా టీజర్‌లో రజనీకాంత్ గోల్డ్ చైన్‌తో చేసే యాక్షన్ సీన్ అభిమానులను ఆకర్షించింది.నాగార్జున సైమన్ అనే డాన్ పాత్రలో నటిస్తున్నాడు, ఈ రోల్ కోసం ఆయన రూ. 24 కోట్ల రెమ్యునరేషన్ తీసుకున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమా ఓవర్సీస్ మార్కెట్‌లోనూ భారీ డిమాండ్‌ను సృష్టిస్తోంది, డిజిటల్, సాటిలైట్ రైట్స్ రూ. 240 కోట్లకు అమ్ముడయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా రైట్స్ కోసం తీవ్ర పోటీ నెలకొంది.ఇక తాజా సమాచారం ప్రకారం, 'కూలీ' సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను అన్నపూర్ణ స్టూడియోస్, నాగార్జున రూ. 60 కోట్లకు (+జీతో సహా) సొంతం చేసుకున్నారని తెలుస్తోంది. ఇది నిజమైతే తమిళ డబ్బింగ్ సినిమాల్లో రికార్డ్ ధరగా నిలిచింది. గతంలో సూర్య 'కంగువ' రూ. 25 కోట్లకు, విజయ్ 'లియో' రూ. 20 కోట్లకు, రజనీకాంత్ 'జైలర్' రూ. 17 కోట్లకు అమ్ముడుపోయాయి.ఈ డీల్‌తో నాగార్జున డిస్ట్రిబ్యూటర్‌గా ఇంత భారీ రిస్క్ ఇంతవరకు తీసుకోలేదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఎందుకంటే ఇప్పటివరకు పెద్ద సినిమాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ లో పెద్దగా ఇన్వాల్వ్ కాలేదు. కానీ ఈ సారి నాగ్ నమ్మకంతో రిస్క్ తీసుకోవడానికి డిసైడ్ అయ్యారు. ఈ రైట్స్ డీల్‌తో 'కూలీ' తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ కోసం రూ. 110 కోట్ల గ్రాస్ సాధించాల్సి ఉంటుందని అంచనా.రజనీకాంత్, నాగార్జున కాంబో, లోకేష్ బ్రాండ్ వాల్యూ, స్టార్ కాస్ట్‌తో ఈ టార్గెట్ సాధ్యమేనని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఈ సినిమా ఆగస్టు 14న హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ 'వార్ 2'తో బాక్సాఫీస్ వద్ద ఢీకొట్టనుంది. ఈ భారీ క్లాష్ సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. మొత్తంగా, 'కూలీ' సినిమా తెలుగు రైట్స్ డీల్‌తో నాగార్జున భారీ రిస్క్ తీసుకున్నాడు. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# వెంకటేష్ కోసం గురూజీ హోమ్ వర్క్..?



రైటర్ గా ఉన్నప్పుడు త్రివిక్రమ్ తో ఎక్కువ సినిమాలు చేసిన స్టార్ హీరో వెంకటేష్ మాత్రమే. ఆయన నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు అదిరిపోయే పంచ్ డైలాగ్స్ రాశారు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఐతే ఆ తర్వాత ఆయన డైరెక్టర్ గా మారి సినిమాలు చేస్తున్నారు. త్రివిక్రం దర్శకుడిగా మారిన తర్వాత ఆయన మొదటి ఆప్షన్ హీరోగా వెంకటేష్ అవుతాడని అనుకోగా అది కాస్త చాలా టైం పట్టింది. రైటర్ గా ఉన్నప్పుడు కలిసి పనిచేసిన వెంకటేష్, త్రివిక్రమ్ కలిసి సినిమా చేయడం కుదరలేదు.ఫైనల్ గా ఇన్నాళ్లకు ఈ కాంబో సినిమా రాబోతుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత విక్టరీ వెంకటేష్ చేసే సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లోనే అని తెలుస్తుంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉంటుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. ఐతే వెంకటేష్ సినిమా కోసం త్రివిక్రమ్ తన హోమ్ వర్క్ మొదలు పెట్టాడని తెలుస్తుంది. అదేంటి గురూజీ ఇలా పెన్ను పడితే అలా కథ కథనం మాటలు వచ్చేస్తాయి కదా అనుకోవచ్చు. నిజమే కానీ వెంకటేష్ తో సినిమా అంటే కొన్ని అంచనాలు ఉంటాయి.ఆల్రెడీ రైటర్ గా వెంకటేష్ కి అదిరిపోయే వన్ లైనర్స్ ఇచ్చిన త్రివిక్రమ్ ఈసారి దర్శకుడు ఇంకా రైటర్ గా వాటిని మించి పంచ్ డైలాగ్స్ రాయాలి. దానికోసం కొంత హోమ్ వర్క్ చేయాల్సిందే అని ఫిక్స్ అయ్యారు. అదీగాక గుంటూరు కారం సినిమా చూసిన తర్వాత చాలామంది త్రివిక్రమ్ రైటింగ్ మీద కామెంట్స్ చేశారు. గురూజీ పెన్నులో ఇంక్ అయిపోయింది అని కూడా విమర్శించారు. సో నెక్స్ట్ సినిమాతో వాటికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది.వెంకటేష్ తో తీసే సినిమాకు త్రివిక్రమ్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారని తెలుస్తుంది. ఇప్పటికే స్టోరీ లాక్ అవ్వగా ఫైనల్ స్క్రిప్ట్ ని సిద్ధం చేసే పనిలో గురూజీ బిజీగా ఉన్నారట. అసలైతే త్రివిక్రం వెంకటేష్ కి బదులుగా అల్లు అర్జున్ తో సినిమా చేయాల్సింది. కానీ అట్లీ మధ్యలో ఎంటర్ అయ్యే సరికి త్రివిక్రమ్ మరో హీరోని వెతుక్కోక తప్పలేదు. వెంకటేష్ తో త్రివిక్రం చేసే సినిమా కోసం తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ కాంబో సినిమా ఏ రేంజ్ సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# మరో డేట్ తో అనుష్క 'ఘాటీ'.. ఇప్పటికైనా ఫైనల్ చేస్తారా?



అనుష్క శెట్టి నటిస్తున్న 'ఘాటీ' సినిమా టాలీవుడ్‌లో ఎప్పటి నుంచో చర్చనీయాంశంగా మారింది. 'వేదం' సినిమా తర్వాత మరోసారి దర్శకుడు క్రిష్ జాగర్లమూడితో ఆమె చేతులు కలిపింది. ఈ యాక్షన్ క్రైమ్ డ్రామా గంజాయి స్మగ్లింగ్ నేపథ్యంలో సాగుతుంది. అనుష్క ఒక ట్రైబల్ మహిళగా, ఆ తర్వాత క్రిమినల్ మాస్టర్‌మైండ్‌గా మారే పాత్రలో కనిపించనుంది.విక్రమ్ ప్రభు, రమ్యకృష్ణ, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాను %ఖఎ% క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నాయి. ఈ సినిమా ఐదు భాషల్లో విడుదల కానుంది. అయితే 'ఘాటీ' సినిమా షూటింగ్ చాలా కాలం క్రితమే పూర్తయింది, కానీ రిలీజ్ డేట్ విషయంలో నిరంతరం గందరగోళం నెలకొంది. మొదట ఏప్రిల్ 18న విడుదల చేస్తామని ప్రకటించిన టీమ్, ఆ తర్వాత మే నెలకు వాయిదా వేసింది.అయితే, విజువల్ ఎఫెక్ట్స్‌లో ఆలస్యం, ఇతర సాంకేతిక సమస్యలతో ఆ తేదీ కూడా వాయిదా పడింది. అసలే క్రిష్ 'హరిహర వీరమల్లు' సినిమా నుంచి తప్పుకుని 'ఘాటీ'ని త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నాడు, కానీ ఆ ఆలోచన వర్కౌట్ కాలేదు. లేటెస్ట్ గా, 'ఘాటీ' సినిమా జులై 11న విడుదల చేయాలనే ఆలోచనలో నిర్మాతలు చర్చలు జరుపుతున్నారట.అయితే డేట్ గురించి లీక్స్ రావడంతో ఇకనైనా ఫైనల్ చేస్తారా అని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. చాలా సార్లు వాయిదా పడిన ఈ సినిమా ఈసారి ఖచ్చితంగా రిలీజ్ అవుతుందా అనే సందేహం అభిమానుల్లో ఉంది. ఈసారి టీమ్ ఆలస్యం చేయకుండా సినిమాను విడుదల చేస్తే, అనుష్క ఫ్యాన్స్‌కు పండగలా ఉంటుందని అంటున్నారు.సినిమా బజ్ విషయంలో టీమ్ ఇప్పటివరకు అంతగా సక్సెస్ కాలేదు. అనుష్క బర్త్‌డే సందర్భంగా విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్‌లు ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, సినిమాపై చర్చలు జరిగే స్థాయిలో హైప్ రాలేదు. ఈ నేపథ్యంలో జులై 11 రిలీజ్ డేట్‌తో పాటు టీమ్ ప్రమోషన్స్‌ను జోరుగా చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథలో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్ మాస్టర్‌మైండ్‌గా మారే పాత్రలో కనిపించనుంది. ఎమోషన్ తో కథను నడిపే క్రిష్ కు ఇది ఒక బిగ్ చాలెంజ్. మరి అతనికి సినిమా ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM